ప్రజాశక్తి

శుక్రవారం 30 మే 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

1 నుండి రేషన్ పంపిణీకి ఏర్పాట్లు

● మంత్రి నాదెండ్ల మనోహర్ ● ట్రయల్ రన్ పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : రేషన్ దుకాణాల ద్వారా జూన్ 1 నుంచి నిత్యావసరాల పంపిణీకి ఏర్పాట్లు చేశామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. విజయవాడ మధురానగర్‌లోని 218 రేషన్ దుకాణం పరిధిలో నిర్వహించిన ట్రయల్ రన్‌ను మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం పరిశీలించారు. అనంతరం విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పౌర సరఫరాల శాఖ ఏర్పాటుచేసిన చౌక ధరల దుకాణాల ఈ-పాస్, వెయింగ్ మెషీన్ సేవా శిబిరాన్ని పౌర సరఫరాల కమిషనర్ సౌరభ్ గౌర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విజయవాడ డివిజన్ రేషన్ డీలర్లతో మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు ప్రభుత్వం రేషన్ దుకాణల ద్వారా సరుకుల పంపిణీ చేపట్టనుందన్నారు. వికలాంగులు, 65 ఏళ్లు పైబడిన వద్ధులకు ఇంటివద్దే రేషన్ సరుకులు పంపిణీ చేస్తామన్నారు. ప్రతినెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో సైతం సరుకులు పంపిణీ చేయాలని, అయిదో తేదీలోపు వికలాంగులు, 65 ఏళ్లు పైబడి వద్ధులకు ఇంటివద్దే రేషన్ సరుకులు పంపిణీ చేసేందుకు చొరవచూపాలని అన్నారు. వాట్సాప్ గ్రూపు ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం వల్ల, కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఎస్‌వో ఎ.పాపారావు పాల్గొన్నారు.

మెరుగ్గా జలాశయాలు

● భారీ వర్షాలతో పెరిగిన నీటి నిల్వలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

కృష్ణా బేసిన్ జలాశయాల్లో కొంత కాలంగా నీటి నిల్వలు అనూహ్యంగా పెరుగుతున్నాయి. కృష్ణా పరీవాహక ప్రాంతంలో ఇటీవల భారీ వర్షాలు కురవడంతో నీటి నిల్వలు పెరిగాయి. సహజంగా వేసవి కాలం మే చివరి నాటికి డెడ్ స్టోరేజికి చేరుకునే పరిస్థితులు కూడా కొన్నిసార్లు తలెత్తాయి. ఈఏడాది కూడా మే 14 వరకు నిల్వలు తగ్గుతూవచ్చాయి. అయితే 14 నుంచి క్రమంగా వర్షాలు కురుస్తుండటంతో నీటి నిల్వలు స్వల్పంగా పెరిగాయని అధికార వర్గాలు తెలిపాయి. మే నెలాఖరులో ఇంత నీరు నిల్వ ఉండటం దాదాపు 15 ఏళ్ల తర్వాత ఇదే ప్రథమమని చెబుతున్నారు. 2009లో భారీగా వరదలు రావడం, 2010లో కూడా సకాలంలో వర్షాలు కురవడంతో అప్పట్లో నీటి నిల్వలు ఆశాజనకంగా ఉన్నాయి. వాస్తవంగా ఈనెల 25వ తేదీ నుంచి రోహిణీకార్తె ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పులు ఉంటాయి. కానీ ఈ ఏడాది రోహిణీ కార్తె ప్రారంభంలో సాధారణ ఉష్ణోగ్రతలు నమోదు కావడం, వేడిగాలులు లేకపోవడం ప్రత్యేకతగా పలువురు వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. శ్రీశైలం జలాశయం గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 215.08 టిఎంసిలు కాగా, ఈనెల 14న కేవలం 36.77 టిఎంసిల నీరు మాత్రమే నిల్వ ఉంది. ఈనెల 25న 39.39 టిఎంసిలకు నీటి నిల్వ పెరిగింది. నాగార్జున సాగర్ జలాశయం గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 312.04 టిఎంసిలు కాగా, 10 రోజుల క్రితం 136.65 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ప్రస్తుతం అదేస్థాయిలో నీటి నిల్వ కొనసాగుతోంది. పులిచింతల ప్రాజెక్టు గరిష్టనీటి నిల్వ సామర్థ్యం 45.77 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 25.67 టిఎంసిల నీరు మాత్రమే ఉంది. 10 రోజుల క్రితం 26 టిఎంసిల నీరు ఉంది. పులిచింతల నుంచి ప్రకాశం బ్యారేజికి ప్రస్తుతం నీటి విడుదల కొనసాగుతుండటం వల్ల స్వల్పంగా తగ్గినా, గత ఏడాది కన్నా ఈ ఏడాది మెరుగైన నిల్వలే ఉన్నాయి. గత ఏడాది ఇదే సమయానికి 18 టిఎంసిల నీరు మాత్రమే నిల్వ ఉంది. వర్షాల వల్ల ప్రకాశం బ్యారేజి గరిష్ట నీటి నిల్వ 3.07 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 3 టిఎంసిల నీరు నిల్వ ఉంది. 15 రోజుల క్రితం 2.60 టిఎంసిలు మాత్రమే నీటి నిల్వ ఉంది. గత నెలలో శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి పూర్తిగా నీటి విడుదల నిలిపివేశారు. అయితే ఇటీవల కృష్ణా యాజమాన్య బోర్డు నిర్ణయం ప్రకారం వేసవి దృష్ట్యా తాగునీటి కోసం ఐదు టిఎంసిల నీరు విడుదల చేసేందుకు అనుమతి ఇచ్చారు. వర్షాలు కురుస్తున్నా సాగర్ జలాశయం పరిధిలోని గుంటూరు, పల్నాడు, ప్రకాశం, ఉమ్మడి కృష్ణా, బాపట్ల జిల్లాల్లో తాగునీటి ఎద్దడి ఇంకా కొనసాగుతోంది. అందువల్ల తక్షణం ఐదు టిఎంసిల నీటి విడుదలకు అధికారులు చర్యలు చేపట్టారు. మే 25వ తేదీ వరకు 48.2 మిల్లీ మీటర్ల వర్షం కురవాల్సిఉండగా, ఇప్పటి వరకు 184.7 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. వేసవి కాలంలో ఈ స్థాయిలో వర్షపాతం నమోదు కావడం చాలా అరుదని అధికారులు చెబుతున్నారు. అయితే గతేడాది నవంబరు వరకు కనీస వర్షాలు లేక తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడ్డారు. ప్రస్తుతం వేసవి తీవ్రంగా ఉండే సమయంలో వర్షాలు కురవడం అటు ప్రజలకు, ఇటు అధికారులకు కొంత ఉపశమనం కలిగించింది.

నిర్మలా శిశు భవన్‌కు జగన్ దంపతులు

ప్రజాశక్తి - విజయవాడ : మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వై.ఎస్.జగన్మోహనరెడ్డి దంపతులు గురువారం విజయవాడలోని నిర్మలా శిశుభవన్‌కు వచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి తండ్రి రాజారెడ్డి శత జయంతి వేడుకల్లో భాగంగా వైఎస్ జగన్, భారతి దంపతులు నిర్మలా శిశు భవన్లో ఉన్న పిల్లలతో సరదాగా గడిపారు. వారితో ముచ్చటించారు. వారితో వైఎస్ఆర్ సోదరి విమలారెడ్డి కూడా ఉన్నారు. అంతకుముందు పార్టీ అధినేత విజయవాడకు వస్తున్నారన్న విషయం తెలిసి వైసిపి శ్రేణులు అక్కడికి భారీ సంఖ్యలో విచ్చేసి జగన్‌కు ఘన స్వాగతం పలికారు.

నిర్మలా శిశు భవన్లో చిన్నారులతో జగన్, భారతి

యోగాసనాలు వేస్తున్న కె.విజయానంద్, ఎం.టి.కృష్ణబాబు, జి.లక్ష్మీశ, రాజశేఖరబాబు తదితరులు

31న మంగినపూడి బీచ్లో యోగాంధ్ర

● కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : ఈనెల 31న మంగినపూడి బీచ్‌లో జరిగే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అందుకు సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి కలెక్టర్ బాలాజీ గురువారం మంగినపూడి బీచ్‌లో యోగాంధ్ర కార్యక్రమం, మసులా బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత ఆయన యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలిస్తూ కార్యక్రమం విజయవంతవానికి తీసుకుంటున్న చర్యలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శనివారం ఉదయం 7 నుండి 8 గంటల వరకు బీచ్‌లో నిర్వహించే యోగాంధ్ర (మిగతా 2లో)

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ డికె.బాలాజీ, జెసి గీతాంజలి శర్మ

97 మంది స్కూల్ అసిస్టెంట్లకు ప్రమోషన్

హెచ్‌ఎంలుగా ఉత్తర్వులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ఉమ్మడి కష్ణా జిల్లా వ్యాప్తంగా 97 మంది స్కూల్ అసిస్టెంట్లకు ప్రధానోపాధ్యాయులుగా ప్రమోషన్ కల్పిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి పి.వి.జె.రామారావు ఉత్తర్వులు జారీ చేశారు. మచిలీపట్నంలోని లేడియంప్తిల్ పాఠశాలలో గురువారం జరిగిన ఉపాధ్యాయుల కౌన్సెలింగ్లో ప్రమోషన్ పొందిన స్కూల్ అసిస్టెంట్లకు ఈ ఉత్తర్వులు (మిగతా 2లో)

ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ్రకు యోగా

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

ప్రజాశక్తి - విజయవాడ : ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన సమాజ నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగేందుకు యోగా దోహదం చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు. ఆయుష్‌శాఖ, ఎన్‌టిఆర్ జిల్లా అధికార యంత్రాంగం, జిల్లా పోలీస్ కమిషనరేట్, విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో పోలీసు థీమ్ యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్ అధికారులతో కలిసి కె.విజయానంద్ పాల్గొని యోగాసనాలు అభ్యసించారు. అనంతరం సీఎస్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 వరకు రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణంలో యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. అప్పటికి కనీసం రెండుకోట్ల మందికి యోగాను నేర్పించేలా ప్రణాళిక ప్రకారం కషిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1.25 లక్షల మంది యోగా ట్రైనర్లు నమోదు చేసుకున్నారని, వీరి సహాయంతో ప్రజలకు యోగాపై అవగాహన కల్పించడంతోపాటు యోగాసనాలు నేర్చుకునేలా ప్రోత్సహిస్తున్నామని (మిగతా 2లో)



కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ్రకు యోగా

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. 26 జిల్లాల్లో 26 థీమ్‌లతో యోగాంధ్ర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా విశిష్టతను వివరించి, అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కష్ణబాబు మాట్లాడుతూ ఈనెల 21న రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన యోగాంధ్రకు విశేష స్పందన లభిస్తోందన్నారు. భూ పరిపాలన చీఫ్ కమిషనర్, ఎన్‌టిఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి అందించిన విలువైన యోగా సంపదపై ప్రతిఒక్కరూ అవగాహన కల్పించుకోవాలని ఆకాంక్షించారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఒక ప్రణాళిక ప్రకారం జిల్లాలో దాదాపు 15 లక్షల మందికి యోగాను చేరువచేసేందుకు కషి చేస్తున్నామన్నారు. జిల్లా పోలీసు కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ పోలీసు యోగాంధ్రలో దాదాపు 5 వేల మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారని చెప్పారు. చిన్నారుల ఆర్టిస్టిక్ యోగా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కమిషనర్ జి.వీరపాండ్యన్, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.రాజకుమారి, ఈగల్ ఐజీ ఆకే రవికష్ణ, ఏపీఎస్‌పీ ఐజీ రత్నకుమారి, డీసీపీ కేజీవీ సరిత, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా.వి.రాణి, ఆయుష్ అధికారి డా.రామత్లేహి, మెడికల్ ఆఫీసర్ డా. వై.రత్న ప్రియదర్శిని, అమరావతి యోగా, పతంజలి యోగా, ఈషా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఓం శాంతి బ్రహ్మకుమారీలు, పెద్దఎత్తున యోగా ఔత్సాహికులు పాల్గొన్నారు.

31న మంగినపూడి బీచ్లో యోగాంధ్ర

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమంలో వెయ్యి మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం ఆయన మంగినపూడి బీచ్ వద్ద జూన్ మొదటి వారంలో జరిగే మసులా బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ కే చంద్రశేఖరరావు, బందరు డిఎస్‌పి చప్పిడి రాజా, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, బందరు ఆర్డిఓ కే స్వాతి, యోగాంధ్ర సమన్వయ అధికారి పోతురాజు, ఆర్ట్ డైరెక్టర్ రమణ వంక, డ్వామా, డిఆర్‌డిఎ, మెప్మా పీడీలు శివప్రసాద్, హరిహరనాథ్, సాయిబాబు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్‌ఈ నటరాజన్, ఆర్అండ్‌బి ఈఈ లోకేష్, డిఎం అండ్ హెచ్‌వో డాక్టర్ శర్మిష్ఠ, డిఎస్‌డిఓ ఝాన్సీ లక్ష్మి, పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, ఏపీఎస్‌ఆర్టీసీ మచిలీపట్నం డిఎం పెద్దిరాజు, తహశీల్దార్లు మధుసూదన్ రావు, నాగభూషణం పాల్గొన్నారు.

97 మంది స్కూల్ అసిస్టెంట్లకు ప్రమోషన్

(మొదటి పేజీ తరువాయి)

అందించారు. ప్రమోషన్లు పొందిన వారిలో జిల్లా పరిషత్ యాజమాన్య పాఠశాలలకు చెందిన వారు 93 మంది, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలకు చెందిన ఇద్దరు, మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలకు చెందిన ఇద్దరు స్కూల్ అసిస్టెంట్లు ఉన్నారు. ప్రమోషన్ల ప్రక్రియకు సంబంధించి ఒక్కో పోస్టుకు ముగ్గురు చొప్పున మొత్తం 300 మంది ఉపాధ్యాయులు కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు. కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని విద్యాశాఖ అధికారులు ఉదయం 11 గంటలకు సమాచారం అందించారు. అయితే రోస్టర్ పాయింట్ల జాబితా లింక్ విద్యాశాఖ కమిషనరేట్ నుండి ఆయా జిల్లాలకు సాయంత్రానికి పంపారు. దీంతో ఉదయం ప్రారంభం కావల్సిన కౌన్సెలింగ్ ప్రక్రియ రాత్రి 7,.30 గంటలకు ప్రారంభమైంది. దూర ప్రాంతాల నుండి వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా, మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

O.S. No. 38/2024

బిట్వీన్ :
కటికల హేమంత సుబ్బారావు వగైరా .... వాదులు
మరియు
మాదిరెడ్డి కనకదుర్గ వగైరా ..... ప్రతివాదులు

To, **ప్రతివాదులు-1,2,3 :**
1) మాదిరెడ్డి కనకదుర్గ, W/o. (లేటు) సూర్యనారాయణ, R/o. డోరు నెం.14/459-1, ఈడేపల్లి, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
2) మాదిరెడ్డి L.K.H.K. రామప్రసాద్, S/o. (లేటు) సూర్యనారాయణ, R/o. డోరు నెం.14/459-1, ఈడేపల్లి, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
3) మాదిరెడ్డి శరత్‌కుమార్, S/o. (లేటు) సూర్య నారాయణ, R/o. డోరు నెం.14/459-1, ఈడేపల్లి, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.

పై నెంబరు O.S. 38/2024 లో 1,2,3వ ప్రతివాదులు అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది.26-6-2025నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

పేర్ని సురేష్‌బాబు
న్యాయవాది
మచిలీపట్నం.

మచిలీపట్నం.
ది.29-5-2025

మహారాజశ్రీ కృష్ణాజిల్లా, మచిలీపట్నం 9వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. No. 632/2024 in O.S. No. 38/2024

బిట్వీన్ :
కటికల హేమంత సుబ్బారావు వగైరా
.... పిటీషనర్స్ / వాదులు
మరియు
మాదిరెడ్డి కనకదుర్గ వగైరా
..... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To, **రెస్పాండెంట్లు / ప్రతివాదులు-1,2,3 :**
1) మాదిరెడ్డి కనకదుర్గ, W/o. (లేటు) సూర్యనారాయణ, R/o. డోరు నెం.14/459-1, ఈడేపల్లి, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
2) మాదిరెడ్డి L.K.H.K. రామప్రసాద్, S/o. (లేటు) సూర్యనారాయణ, R/o. డోరు నెం.14/459-1, ఈడేపల్లి, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
3) మాదిరెడ్డి శరత్‌కుమార్, S/o. (లేటు) సూర్య నారాయణ, R/o. డోరు నెం.14/459-1, ఈడేపల్లి, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.

పై నెంబరు I.A. 632/2024 in O.S. 38/2024 లో 1,2,3వ రెస్పాండెంట్స్/ప్రతివాదులు అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది.26-6-2025నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ పైకోర్టువారి యెదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించ బడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

పేర్ని సురేష్‌బాబు
న్యాయవాది
మచిలీపట్నం.

మచిలీపట్నం.
ది.29-5-2025

ప్రకటన

నా క్లయింట్ అయిన శ్రీ పెనుమాడు సురేష్ కుమార్, తండ్రి: సుబ్రహ్మణ్యం, R/o. ప్లాట్ నెం.43, వాసవి నగర్, గురునానక్ కాలనీ, విజయవాడ, కృష్ణాజిల్లా మరియు అతని వద్ద పనిచేయుచున్న కాళ్ళ సాయి కుమార్, తండ్రి: కాళ్ళ గురుమూర్తి ఇరువురు కలసి ది. 25-05-2025న నా బండిపై విజయవాడ నుండి కానూరు వెళ్ళుచుండగా మార్గమధ్యములో నా క్లయింట్ యొక్క EASF బ్యాంకు అకౌంట్ నెం. 53220000964462, బెంజి సర్కిల్ బ్రాంచ్, విజయవాడకు చెందిన తన **4 చెక్కు నెం. 000001, 000002, 000005 మరియు 000007** (పూరించనవి) పోయినవి. సదరు విషయము గూర్చి తెలుపుచు ది. 27-05-2025న EASF బ్యాంకు, బెంజి సర్కిల్ బ్రాంచ్ యొక్క బ్యాంకు మేనేజర్ గారికి పై ఉదహరించిన నా క్లయింట్ యొక్క 4 చెక్కులను ఎవరు అన్యాక్రాంతం చేయకుండా వాటికి సంబంధించిన లావాదేవీలను నిలిపివేయ వలసినదిగా నా క్లయింట్ అర్జీ సమర్పించ డమైనది. కావున సదరు పై తెలిపిన నా క్లయింట్ అయిన శ్రీ పెనుమాడు సురేష్ కుమార్, తండ్రి: సుబ్రహ్మణ్యం యొక్క 4 చెక్కులను ఎవరైనా అన్యాక్రాంతం చేసిన యెడల వారు శిక్షార్హులు.

ఇట్లు
చిన్నపురెడ్డి రవి, వద్ది బాలాజీ
న్యాయవాదులు
డో.నెం. 30-22-78ఎ, దుర్గా అగ్రహారం, ఏలూరు రోడ్, విజయవాడ.
సెల్: 9392335555

OFFICE OF THE RECOVERY OFFICER - I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan,
Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC / 121 / 2020 **09-04-2025**

Union Bank of India (e-Andhra Bank), Suryaraopeta Branch, Vijayawada, Krishna District.
Versus
M/s. Sree Lakshmi Selections & Others

To
(CD-1) M/s. Sree Lakshmi Selections, Rep. by its Prop. Smt. Meda Leela Kumari, W/o. Sri. MV Rajendra Prasad, D.No. 60-6-3, 1st Floor, Karthikeya Residency, 3rd Line, Siddartha Nagar, Vijayawada, Krishna District.
(CD-2) Sri MV Rajendra Prasad, S/o. Sri. Satyanarayana, D.No. 60-6-3, 1st Floor, Karthikeya Residency, 3rd Line, Siddartha Nagar, Vijayawada, Krishna District.
(CD-3) Smt. Meda Naga Venkata Sujatha, W/o. Sri. Venkata Rajendra Prasad, D.No. 60-6-3, 1st Floor, Karthikeya Residency, 3rd Line, Siddartha Nagar, Vijayawada, Krishna District.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **Debts Recovery Trlbunal Visakhapatnam in OA / 481 /2019** an amount of **Rs. 1,81,92,506/-** (Rupees One Crore Eighty One Lakhs Ninety Two Thousand Five Hundred and Six only) along with pendentellite and future interest @ **13.60%** p.a. compounded with monthly rests from the date of application i.e., 06/05/2019 till realization / date of payment and the costs has become due against you (Jointly and severally / fully / limited)
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. In addition to the sum aforesaid you will be liable to pay :
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice, warrant and other processes that may be taken place for recovering the certificate amount due.
5. Attention is invited to **Rule 16** of the second schedule to the Income Tax Act, 1961 which is reproduced below :
16 (1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 09th April 2025)

(Avasarala Anil)
Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

OFFICE OF THE RECOVERY OFFICER - I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan,
Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC / 275 / 2020 **09-04-2025**

Union Bank of India, Governorpeta Branch, Vijayawada, Krishna District.
Versus
M/s. Bhujang Industries & others

To
(CD-1) M/s. Bhujang Industries, Rep. by its Prop. Sri. Katumala Bhujanga Rao, Block No. A/10, Plot No. 137, Road No. 1, Kanuru, New Auto Nagar, Vijayawada, Krishna District - 520007.
(CD-2) Sri Katumala Bhujanga Rao, S/o. Sri. George Katumala, D. No. 42-4-76/2, Old Post Office Road, Ramakrishnapuram, Gandhi Nagar, Vijayawada, Krishna District - 520003.
(CD-3) Sri Kappaganthula Venkata Satya Nagendra Kumar, S/o. Sri. Satyanarayana Murthy, 1st Block, 4th Floor, Flat No. 38, Satyanarayana Towers, Ramakrishnapuram, Mutyalampadu, Vijayawada, Krishna District.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **Debts Recovery Tribunal Visakhapatnam in OA / 104 /2019** an amount of **Rs. 35,80,864.21 Ps.** (Rupees Thirty Five Lakhs Eighty Thousand Eight Hundred Sixty Four and Twenty One Paisa only) along with pendentellite and future interest @ **9.65%** p.a. compounded with monthly rests from the date of application i.e., 11/02/2019 till realization / date of payment and the costs has become due against you (Jointly and severally / fully / limited)
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. In addition to the sum aforesaid you will be liable to pay :
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice, warrant and other processes that may be taken place for recovering the certificate amount due.
5. Attention is invited to **Rule 16** of the second schedule to the Income Tax Act, 1961 which is reproduced below :
16 (1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 09th April 2025)

(Avasarala Anil)
Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

OFFICE OF THE RECOVERY OFFICER - I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan,
Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC / 413 / 2023 **09-04-2025**

Union Bank of India (e-Corporation Bank), Main Branch, Vijayawada, Krishna District.
Versus
M/s. Sharon Printers & another

To
(CD-1) M/s. Sharon Printers, Rep. by its Prop. Smt. Nandepu Subhashini, D.No. 2-191, KT Road, VSR Colony Road, Jakkampudi Colony, Gollapudi, Vijayawada, Krishna District - 521225.
Also at : Smt. Nandepu Subhashini, Prop. of M/s. Sharon Printers, W/o. Sri. Nandepu Benzimen, D.No. 42-68/24, Block No. 17, Luna Centre, Ajith Singh Nagar, Vijayawada, Krishna District - 520015.
(CD-2) Sri Nandepu Benzimen, D.No. 42-68/24, Block No. 17, Luna Centre, Ajith Singh Nagar, Vijayawada, Krishna District - 520015.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **Debts Recovery Tribunal Visakhapatnam in OA / 656 /2021** an amount of **Rs. 61,45,653.80 Ps.** (Rupees Sixty One Lakhs Forty Five Thousand Six Hundred Fifty Three and Eighty Paisa only) (in which Rs. 27,43,332.30 Ps under Term Loan account with interest @ 10.95% p.a and Rs. 34,02,321.50 Ps under CC Loan account with interest **@ 10.85%** p.a.) along with Pedentallite and future interest compounded with monthly rests from the date of application i.e., 30/06/2021 till realization / date of payment and the costs has become due against you (Jointly and severally / fully / limited)
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. In addition to the sum aforesaid you will be liable to pay :
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice, warrant and other processes that may be taken place for recovering the certificate amount due.
5. Attention is invited to **Rule 16** of the second schedule to the Income Tax Act, 1961 which is reproduced below :
16 (1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 09th April 2025)

(Avasarala Anil)
Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

డ్రోన్ కెమెరాలతో నేరాల నియంత్రణ

- ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్

మాట్లాడుతున్న ఐజి అశోక్‌కుమార్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల రక్షణ కోసం పోలీస్ శాఖ అహర్నిశలు కృషి చేస్తున్నట్లు, ఏదైనా సమస్య వస్తే క్షణం మాత్రం ఆలస్యం చేయకుండా పోలీస్ వారికి సమాచారం అందజేసి రక్షణ పొందవచ్చని ఏలూరు రేంజ్ ఐజిపి జివిజి అశోక్ కుమార్ పేర్కొన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం ఆయన కృష్ణాజిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నేరాల నియంత్రణకు ఉపయోగిస్తున్న డ్రోన్ కెమెరాలను పరిశీలించి వాటి పనితీరు, వాటిని ఏఏ కార్యక్రమాలకు వినియోగిస్తున్నది ఎస్పీ ని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో సెక్షన్ల వారీగా వారు నిర్వహిస్తున్న రికార్డులు అన్నిటిని పరిశీలించి, ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా రికార్డులన్నీ అప్డేట్గా ఉంచుకోవాలని సూచించారు. డిస్టిక్ క్రైమ్ రికార్డ్ బ్యూరో, స్పెషల్ బ్రాంచ్, ఐటీ కోర్, ఫింగర్ ప్రింట్ విభాగం, హెూంగార్డ్స్ విభాగం, డాగ్ స్క్వాడ్ విభాగాల రికార్డులు అన్నిటినీ పరిశీలించి వాటి పనితీరు ఏ విధంగా ఉన్నది, మెరుగుపర చుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలను గురించి పలు సూచనలు చేశారు. అనంతరం నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రజల్లో అవగాహన పెంచి, స్థానికుల సహకారంతో నాలుగు వేలకు పైగా సీసీ కెమెరాలు అమర్చడం జరిగిందని దీని ద్వారా కేసులో దర్యాప్తు మరింత వేగవంతం అవుతుందన్నారు. నేరాల నియంత్రణకు డ్రోన్ కెమెరాలు విశిష్ట కృషి చేస్తున్నాయని,. వాటి వినియోగం పెరిగిన నాటినుండి ఓపెన్ డ్రింకింగ్, ఆకతాయి వేధింపులు తగ్గడమే కాక శాంతిభద్రతలను అదుపులో ఉంచగలుగు తున్నామన్నారు. మత్తు పదార్థాలు, గంజాయి వినియో గాన్ని నివారించేందుకు వీలుగా ప్రతి ప్రదేశంలో నిఘాను ఏర్పాటు చేసి గంజాయి విక్రేతల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, గంజాయి వినియోగాన్ని కూకటివేళ్లతో పెకలించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా నిర్వహిస్తున్న మీకోసం కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత అందిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను నెరవేరిచ్చేందుకు పోలీస్ శాఖ తరపున కృషి చేస్తున్నామన్నారు.

గంజాయి స్వాధీనం : ఏడుగురు అరెస్ట్

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మచిలీపట్నం బలరాముని పేట ఇటుక బట్టిల వద్ద గంజాయి సేవిస్తున్న ఏడుగురు యువకులను గురువారం ఆర్ పేట పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సిఐ పరమేశ్వర తెలిపారు. అదుపులోకి తీసుకున్న యువకుల వద్ద 4 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. వారి నుంచి వచ్చిన సమాచారం మేరకు మరో ముగ్గురు సప్లై చేసే వారిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. అదుపులో ఉన్న ఏడుగురు యువకులలో ఆరుగురికి నేర చరిత్ర ఉన్నట్లు విచారణలో తేలినట్లు తెలిపారు.

గన్నవరంలో సమైక్యతా ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి-గన్నవరం : దేశంలో మతసామరస్యం వర్ధిల్లాలని కోరుతూ గురువారం గన్నవరంలో సిపిఎం ఆధ్వర్యంలో సమైక్యత ర్యాలీ నిర్వహించారు. గాంధీ బొమ్మ సెంటర్లో ఉగ్రవాదం, యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు, టీవీ లక్ష్మణ స్వామి మాట్లాడుతూ దేశంలో యుద్ధ వాతావరణ పెరగడానికి పాలకుల తీరే కారణమన్నారు. ప్రజలంతా శాంతి సామరస్యాలతో జీవనం సాగించాల్సిన అవసరం ఉందన్నారు. మతసామరస్యం కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. సమగ్రత, సమైక్యతను కాపాడుకునేందుకు మేధావులు కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, మీరా ఖాన్, అజ్మీర వెంకటేశ్వరరావు, తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

బసవేశ్వరరావు (ఫైల్)

ప్రజాశక్తి -నందివాడ : మండలంలోని టెలిఫోన్ నగర్ ఆర్టీవో ట్రాక్స్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని నెరుసు బసవేశ్వరరావు (90) అక్కడిక్కడే మృతిచెందాడు. నందివాడ పోలీసులు అందించిన సమాచారం మేరకు గుడివాడ రూరల్ మండలం శేరిగోల్వేపల్లి గ్రామంకు చెందిన నెరుసు బసవేశ్వరరావు తన ఇంటి నుండి తన బంధువుల ఇంటికి ఫంక్షన్ కి వచ్చి ఇంటికి గురువారం తెల్లవారుజామున సుమారు 3 గంటల ప్రాంతంలో బయలు దేరాడు. అయితే రోడ్డు దాటే క్రమంలో టెలిఫోన్ నగర్ ఆర్టీవో ట్రాక్స్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని చనిపోయాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ప్రభుత్వఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నందివాడ ఎస్సై కె.శ్రీనివాసు తెలిపారు.

ఉపాధి కార్మికురాలు మృతి

మృతురాలు గాజుల లక్ష్మీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని మోదుమూడి గ్రామానికి చెందిన గాజుల లక్ష్మి(45) గురువారం ఉదయం ఉపాధి హామీ పథకం పనికి వెళ్లి అస్వస్థతకు గురై మృతి చెందారు. పనికి వెళ్లి లక్ష్మీ అస్వస్థతకు గురి కాగా కుటుంబ సభ్యులు వెంటనే ఏరియా హాస్పిటల్కు తీసుకొని వెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గుడివాడ బ్రాంచి (55340)
10-137, గ్రౌండ్ ఫ్లోర్,
గుడివాడ, కృష్ణాజిల్లా, ఏపి.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. శ్రీ మొహమ్మద్ షఫీ, తండ్రి: ఎండి యూసుఫ్, హెచ్.నెం. 5/35/ఎ, ముబారక్ సెంటర్, గుడివాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521301. **2. శ్రీమతి మొహమ్మద్ మునీరున్నీసా,** భర్త: మొహమ్మద్ షఫీ, హెచ్.నెం. 5/35/ఎ, ముబారక్ సెంటర్, గుడివాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521301.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, యాక్ట్ 54 ఆఫ్ 2002 (ఇక నుండి SARFAESI చట్టం 8(6)-హెచ్చరిక నోటీసుగా పిలువబడును) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ బ్రాంచి (55340) వారికి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 06-01-2025** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 24-04-2025** న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుడివాడ బ్రాంచి (55340)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. దిగువ పేర్కొన్న ఆస్తి విక్రయానికి నిర్ణయించిన రిజర్వ్ ధర **రూ.13,30,000/- (అక్షరాలా పదమూడు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే).**

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.06-01-2025** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, గుడివాడ మున్సిపాలిటీ, ముబారక్ సెంటర్, 5వ వార్డు, ఆర్.ఎస్. నెం. 106/6, డి.నెం. 5/35/ఎ లో 135 5/9 చ.గ.లు (న్యాయ సలహా ప్రకారం 74.00 చ.గజాలు) స్థలంలో గల ఆర్.సి.సి జి+1 నివాస భవనం శ్రీ మొహమ్మద్ షఫీ గారికి చెందినది. హద్దులు: **తూర్పు:** మసీదు యొక్క ప్రహరీ గోడ, **దక్షిణం:** ముస్తఫా ఖాన్ యొక్క స్థలం, **పడమర:** అబ్దుల్ బేగ్ యొక్క స్థలం, **ఉత్తరం:** మున్సిపల్ బజార్.

తేది: 19.05.2025
ప్రదేశము: గుడివాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యు.యం.ఎఫ్.బి గుడివాడ బ్రాంచి (01461)
10/52-1, గౌరీశంకరపురం, గుడివాడ-521301.
ఫోన్: 08674-243258, ఈ-మెయిల్:
ubin0801461@unionbankofindia.bank

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యు.యం.ఎఫ్.బి గుడివాడ బ్రాంచి.

అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూల్ 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన బకాయి మొత్తము డిమాండ్ నోటీసు **తేది 10-05-2023** ప్రకారం చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.12,56,264.80** పై **(అక్షరాలా పన్నెండు లక్షల యాభై ఆరు వేల రెండు వందల అరవై నాలుగు రూపాయల ఎనభై పైసలు మాత్రమే)** తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యు.యం.ఎఫ్.బి గుడివాడ బ్రాంచి,** వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 13-06-2025** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఈ వేలం తేది మరియు సమయం: 13-06-2025, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: 1. శ్రీ గొరిపర్తి బసవేశ్వర బాబు, తండ్రి: జి.పాపా రాజు, డి.నెం. 30/190, మల్కపట్నం, మచిలీపట్నం, కృష్ణాజిల్లా-521001. **2. శ్రీ గొరిపర్తి బసవేశ్వర బాబు,** తండ్రి: జి. పాపా రాజు, డి.నెం.21/444, ఫ్లాట్ నెం.402, అజంతా ప్రైడ్ అపార్ట్‌మెంట్స్, భాస్కరపురం, 4వ లేన్, మచిలీపట్నం, కృష్ణాజిల్లా, ఏపి-521001. **సహ-దరఖాస్తుదారు: 1. శ్రీమతి గొరిపర్తి పద్మజ,** భర్త: గొరిపర్తి బసవేశ్వర బాబు, డి.నెం.30/190, మల్కపట్నం, మచిలీపట్నం, కృష్ణాజిల్లా, ఏపి-521001. **2. శ్రీమతి గొరిపర్తి పద్మజ,** భర్త: గొరిపర్తి బసవేశ్వర బాబు, డి.నెం. 21/444, ఫ్లాట్ నెం.402, అజంతా ప్రైడ్ అపార్ట్‌మెంట్స్, భాస్కరపురం, 4వ లేన్, మచిలీపట్నం, కృష్ణాజిల్లా-521001.

స్థిరాస్తి వివరములు

ఏపి, కృష్ణాజిల్లా, మచిలీపట్నం, చెమ్మనగిరిపేట, 11వ వార్డు, డి.నెం.11/179లో 418 చ.గ.ల ఖాళీ స్థలం శ్రీమతి గొరిపర్తి పద్మజ గారికి చెందినది ఆస్తికి హద్దులలో **తూర్పు:** జి పాపా రాజు కాంపౌండ్ గోడ కొంత వరకు & పి.నాగులు కాంపౌండ్ గోడ కొంత వరకు, **దక్షిణం:** కొంత వరకు దారి & గడ్డం సూర్య కుమారి కాంపౌండ్ గోడ కొంత వరకు, **పడమర:** వి.రాధా కృష్ణమూర్తి కాంపౌండ్ గోడ కొంత వరకు & అన్నం సుబ్బారావు కాంపౌండ్ గోడ కొంత వరకు, **ఉత్తరం:** అన్నం సుబ్బారావు కాంపౌండ్ గోడ.

రిజర్వు ధర (రూ.) : రూ. 42,35,000/-, ధరావత్తు ధర (రూ.) : రూ. 4,24,0000/-, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 50,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేదీ నందు బ్రాంచి హెడ్ కాంటాక్ట్ నెం. 9405429713, మెయిల్ ఐడి: ubin0801461@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

తేది: 26-05-2025
ప్రదేశము: గుడివాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

OFFICE OF THE RECOVERY OFFICER - I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC / 609 / 2023 **15-04-2025**

Union Bank of India, Poranki Branch, Vijayawada, Krishna District.
Versus
Sri Meda Naga Venkata Sujatha & another

To
(CD-1) Sri. Meda Naga Venkata Sujatha, D/o. Sri Pabbisetti Subba Rao, Prop. of Sree Lakshmi Enterprises, D.No. 1-3-23/4/2A, Cement Road, Vidhyadarapuram, Vijayawada, Krishna District - 520012
(CD-2) Sri. Koney Subhashini, W/o. Sri Seethamma Rao, D.No. 54-14/1-12, Plot No. 5, 4th Road, Bharathi Nagar, Vijayawada, Krishna District - 520008

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **Debts Recovery Tribunal Visakhapatnam in OA / 391 /2021** an amount of **Rs. 53,61,341.74 Ps.** (Rupees Fifty Three Lakhs Sixty One Thousand Three Hundred Forty One and Seventy Four Paisa only) along with pendentellite and future interest **@ 2.65%** p.a. compounded with monthly rests from the date of application i.e., 01/02/2020 till realization / date of payment and the costs has become due against you (Jointly and severally / fully / limited)
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. In addition to the sum aforesaid you will be liable to pay :
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice, warrant and other processes that may be taken place for recovering the certificate amount due.
5. Attention is invited to **Rule 16** of the second schedule to the Income Tax Act, 1961 which is reproduced below :
16 (1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 15th April 2025)

(Avasarala Anil)
Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

కొనసాగిన శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-మైలవరం: లోకజ్ఞానానికి నీతి కథలు ఎంతో దోహదం చేస్తాయని జడ్పీ గర్ల్స్ హైస్కూల్ మైలవరం ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు స్నేహలత అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా 27వ రోజు గురువారం విద్యార్థులు విద్యార్థులకు నీతి కథల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆంగ్లంలో బోధన పద్ధతులు ఆంగ్ల భాషను ఏ విధంగా ఉపయోగించాలి అనే వాటి గురించి వివరంగా తెలిపారు. క్యారమ్స్, బిజినెస్ గేమ్స్ ఆడించారు. **కంచికచర్ల:** కంచికచర్ల శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కొనసాగుతోంది. క్రాఫ్ట్ మాస్టర్ ఎం కనకరావు, విద్యార్థులకు గ్రీటింగ్ తయారు చేసే విధానాన్ని నేర్పినారు, డ్రాయింగ్ మాస్టర్ నీలం సర్వేశ్వరరావు విద్యార్థులకు డ్రాయింగ్ లో మెలకువలు నేర్పుకున్నారు, అనంతరం విద్యార్థులు పుస్తక పఠనం, చేశారు .విద్యార్థుల పాటలు పాడటం, డాన్స్ చేయడం చేసినారు, అనంతరం మ్యూజికల్ చైర్స్ ఆడించడమైనది గ్రంథాల అధికారి అల్లూరు రామచంద్రుడు పర్యవేక్షించినారు. **తిరువూరు:** తిరువూరు ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతుల్లో విద్యార్థులకు గురువారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులతో పుస్తకాలు చదివించి వాటి లోని లోని కథలను చెప్పించారు. జనరల్ నాలె డ్జి ప్రశ్నలు చెప్పించారు. సబ్ జూనియర్స్ -జూని యర్స్ తో తెలుగు అక్షరాలను బోర్డుపై రాయించారు. **జగ్గయ్యపేట:** పట్టణంలోని గ్రేడ్ 1 గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా బుధవారం మొదటిగా పుస్తక పఠనం చేయించారు. తదుపరి విద్యార్థులకు కథలు చెప్పించడం పోటీలు నిర్వహించారు. అనంతరం కరాటే మాస్టర్, కరాటే ఎ పి ప్రెసిడెంట్ షేక్ షరీఫ్ ఆత్మరక్షణపై అవగాహన కల్పించారు. ఆడపిల్లలకి వచ్చు సమస్యలు ఎలా ఎదుర్కోవాలో మెలుకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దోనేపాటి నాగేశ్వరరావు, గ్రంథాల అధికారిని ఆలేటి ప్రభ, సిబ్బంది జె శ్యామల, రమేష్, రాము పాల్గొన్నారు. **వత్సవాయి:** మండలంలోని కొనకంచి గ్రామంలో గ్రంథాలయంలో శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయి. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు పుస్తక పఠనం చేయించారు. డ్రాయింగ్, క్యారమ్స్‌పై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు, నార్ని వెంకటేశ్వరరావు, ఎర్రం భాస్కరరావు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

తిరువూరులో...

కంచికచర్లలో...

'సాల్వ్ ఫర్ టుమారో' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచడానికి శాంసంగ్ ఆధ్వర్యంలో 'సాల్వ్ ఫర్ టుమారో' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి ఎం.ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం యువత ఆధారిత ఆవిష్కరణలకు దోహదపడుతూ, సామాజిక ప్రభావాన్ని కలిగించే పరిష్కారాలను ప్రోత్సహిస్తోందన్నారు. హైదరాబాద్ ప్రగతిశీల విద్యాసంస్థల్లో, బెంగళూరులోని ప్రముఖ టెక్నాలజీ కేంద్రాలలో, విద్యార్థులు సానుభూతి, ప్రయోజనం, డిజైన్ థింకింగ్ సూత్రాల ఆధారంగా స్థానిక సమస్యలకు వినూత్న పరిష్కారాలను రూపొందించేందుకు పనిచేస్తుందన్నారు. ఇటీవల నిర్వహించిన నిర్వహించిన 'సాల్వ్ ఫర్ టుమారో' రోడ్ షో సందర్భంగా, వందలాది మంది విద్యార్థులు డిజైన్ థింకింగ్ వర్క్ షాప్‌లో పాల్గొని, ప్రస్తుత పరిస్థితులను ప్రశ్నిస్తూ, ప్రాథమిక జీవితంలో ఎదురయ్యే సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలను కనుగొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

రామారావుకు నివాళి

ప్రజాశక్తి-వన్‌టౌన్: సీనియర్ టీడీపీ నాయకులు ఎర్రా రామారావు (53) గురువారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందారు. రామారావు భౌతికకాయాన్ని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, బీజేపీ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య , మాజీ కార్పొరేటర్ పత్తి నాగేశ్వరరావు, ఎన్డీఏ కూటమి నేతలు బొల్లేపల్లి కోటేశ్వరరావు, పత్సవ మల్లికార్జున తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

పసికందు మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం గుర్తు తెలియని మగ పసికందు మృతదేహం లభ్యమైంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాతబస్తీ చేపల మార్కెట్ ఏరియాలో 182వ సచివాలయంలో విఆర్ఓ గా విధులు నిర్వహిస్తున్న పంచుమర్తి శివ నాగేంద్ర స్వామికి వచ్చిన సమాచారం మేరకు బుధవారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన తరువాత స్థానికులు ఒకరు ఫోన్ చేసి సింహాద్రి సంధు నుండి కొండ మీదకు వెళ్లే మెట్ల దారిలో మగ శిశువు పడి ఉందని సమాచారం ఇచ్చారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపి తదుపరి కొత్తపేట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జర్నలిస్టుకు నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-నందిగామ: అనారోగ్యంతో బాధపడుతున్న చందర్లపాడు మండలం ప్రజాశక్తి విలేకరి అరిగెల శ్రీనివాసరావును నందిగామ జర్నలిస్టు సంఘాల నాయకులు బుధవారం రాత్రి చందర్లపాడు మండలం కొడవటికల్లు గ్రామంలోని ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా నాయకులు ఆకుల వెంకట నారాయణ, జర్నలిస్ట్ సంఘ జాతీయ నాయకులు పి.మీరాహుస్సేన్ ఖాన్, పలువురు జర్నలిస్ట్ నాయకులు నిత్యావసర సరుకులు, బియ్యం, కూరగాయలు అందజేశారు. శ్రీనివాసరావు ఆరోగ్య పరిస్థితిని వాట్సప్ గ్రూప్ ద్వారా తెలుసుకున్న మంగళగిరి మాజీ ఎంఎల్ఏ ఆళ్ల రామకృష్ణారెడ్డి రూ.50 వేలు అందేలా చూశారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

సేంద్రీయ ఎరువులనే వాడాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని మండలంలోని గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం ప్రారంభించారు. మొదటి రోజు ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఢిల్లీ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతుల ప్రయోజనం కోసం ప్రభుత్వాలు అందించే పథకాల గురించి వివరించారు. రైతులు అధిక మోతాదులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. మట్టి పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని సూచించారు. అలాగే జీవన ఎరువులు, సేంద్రియ ఎరువులను ప్రతి రైతు తమ పొలాలలో తప్పకుండా వాడి నేల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడానికి ప్రథమ కర్తవ్యంగా తీసుకోవాలని సలహా ఇచ్చారు. పాడి పంటలో పాడిని కూడా ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరూ వ్యవసాయంతో అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.అచ్యుతరాజు, విజయ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

యోగా శిక్షణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు, వేదాద్రి, గండ్రాయి మరియు బండిపాలెం గ్రామ పంచాయతీలలో యోగా మాస్టర్ ట్రైనర్ కె.అశ్విని ఆధ్వర్యంలో యోగా క్లాసులు నిర్వహించారు. యోగా మాస్టర్ ట్రైనర్ కె.అశ్విని వివిధ రకముల ఆసనములు యోగా నేర్పిస్తూ శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి నితిన్, పంచాయతీ కార్యదర్శులు బి జగ్గయ్య, ఎ శేఖర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా లక్ష్మీసుజాత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా కొండపల్లి లక్ష్మీసుజాత బాధ్యతలు స్వీకరించారు.

ఇప్పటివరకు కామర్స్ లెక్చరర్‌గా, ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహించిన ఆమె గత మార్చి నెలలో ఉద్యోగోన్నతి పొందారు. గురువారం జగ్గయ్యపేట సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించారు.

ఉద్యానవన పంటలకు ప్రోత్సాహం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం పంట మార్పిడిలో భాగంగా జగ్గయ్యపేట మండలం పరిధిలో స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రోత్సాహంతో సుమారు 200 ఎకరాల విస్తీర్ణంలో ఉద్యానవన పంటలను వేయడానికి రైతులను ప్రోత్సహించడం జరుగుతుంది. ఈ ఉద్యానవన పంటలలో పండ్ల తోటలు, కూరగాయలు తోటలు, పామాయిల్ తోట, మల్లె తోట, గులాబీ తోట లాంటి పంటలకు సుమారు 1.60 లక్షల నుంచి 2.30 లక్షల రూపాయల విలువ గల పంటల ప్రోత్సాహకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని సంబంధిత శాఖ అధికారి తెలియజేశారు. కిపంట మార్పిడి కోసం అవకాశం ఉన్న మండలంలోని ప్రతి ఒక్క రైతు సద్వినియోగ పరుచుకోవాలని చిల్లకల్లు ఉపాధి హామీ అధికారులు తెలిపారు.

'వేగా జ్యూయలరీపై అవాస్తవాలు తగదు'

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: వేగా జ్యూయలర్స్‌పై వస్తున్న అవాస్తవ కథనాలను ఖండిస్తున్నామని మేనేజింగ్ డైరెక్టర్ వనమ నవీన్ అన్నారు. గుణదలలోని హోటల్ కెలో గురువారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అజిత్ సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ముచ్చెర్ల శ్రీనివాస్‌పై నమోదు అయిందని తెలిసిందని, శ్రీనివాస్‌కు తమకు సంబంధం లేదన్నారు. కొంత మంది వ్యక్తులు కావాలని ప్రచారం చేస్తున్నారని తమ లీగల్ టీం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీసులు అన్ని చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ముచ్చెర్ల శ్రీనివాస్‌కు వేగా సంస్థకు సంబంధం లేదని శ్రీనివాస్ మేనల్లుడు హైదరాబాద్‌లో వేగా సంస్థలో పనిచేస్తున్నారని తెలిపారు. తమకు బాధితుల నుండి ఎటువంటి చెల్లింపులు జరపలేదని, తమ దగ్గర ఎటువంటి చిట్టీలు ఉండవన్నారు. బాధితులకు తగిన న్యాయం చేయాలని తమ సంస్థకు ఎటువంటి ఏజెంట్స్ ఉండరన్నారు. సీపీని కలిసి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతామన్నారు.

వేగంగా వ్యర్థాల నుండి సంపద సృష్టి : కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : వ్యర్థాల నుండి సంపదను సృష్టిస్తున్న చర్యల్లో ఎటువంటి అంతరాయం ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఆయన గురువారం ఉదయం అజిత్ సింగ్ నగర్లో గార్బేజ్ ట్రాన్సఫర్ స్టేషన్, అన్న క్యాంటీన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నేషనల్ సఫాయి కర్మచారి పథకంలో భాగంగా కొత్తగా వచ్చిన ఐదు పెద్ద టిప్పర్ వాహనాలను పరిశీలించారు. పెద్ద టిప్పర్లను సాధ్యమైనంత త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. తదుపరి అజిత్ సింగ్ నగర్ వద్ద గల అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఈపర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, వెహికల్ డిపో ఇన్చార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏసు పాదం, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు వ్యాయామం తప్పనిసరి

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరికి వ్యాయామం తప్పనిసరి అని ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అన్నారు. 56వ డివిజన్ పాత రాజరాజేశ్వరి పేట ఉర్దూ స్కూల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన వివిఎంసి జిమ్ ను గురువారం ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, స్థానిక కార్పొరేటర్ యలకల చలపతిరావు కలిసి అడ్డూరి శ్రీరామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ నేటి యువతలో ఉద్యోగాల రీత్యా ఉరుకుల పరుగుల జీవన ప్రయాణంలో శారీరక శ్రమ తగ్గిపోతుందన్నారు. కార్పొరేషన్ నిధులు సుమారు రూ.14 లక్షలతో ఆర్ఆర్ పేటలో జిమ్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. నెలకు కేవలం రూ 250 చెల్లించి స్థానిక యువత వివిఎంసి జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని అడ్డూరి శ్రీరామ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు అవ్వారు బుల్లబ్బాయి, నున్న కృష్ణ, పల్లెపోగు ప్రసాద్, వసంత, గాయత్రి, జిమ్ కోచ్ అప్పర్ తదితరులు పాల్గొన్నారు.

జిమ్‌ను ప్రారంభిస్తున్న శ్రీధర్, శ్రీరామ్

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 5
శుక్రవారం 30 మే 2025

ఉపాధ్యాయుల బదిలీల సమాచారం ఇవ్వాలని వినతి

వినతిపత్రం అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన పూర్తి స్థాయి విషయాలు బహిరంగ పరచాలని కోరుతూ యుటిఎఫ్ కృష్ణా, ఎన్ టి ఆర్ జిల్లాల శాఖల ఆద్వర్యంలో గురువారం జిల్లా విద్యాశాఖాధికారి పివి జె.రామారావుకి వినతిపత్రం అందజేశారు.ప్రస్తుతం జరుగుతున్న బదిలిలలో ఉమ్మడి జిల్లాలో పిఎస్. హెచ్ఎం. పోస్టులు మొత్తం ఎన్ని, వాటిలో స్కూలు అసిస్టెంట్ లకు కేటాయించిన వివరాలు, స్కూల్ అసిస్టెంట్ క్యాడర్లో జిల్లాలో ఉన్న మొత్తం సర్ ప్లస్ పోస్టుల వివరాలు క్యాడర్ వారీగా తెలియజేయన్నారు. అలాగే బదిలీలకు సంబంధించి క్యాడర్ వారీగా ఎంతమంది అప్లై చేశారు, ప్రస్తుతం ఉన్నా ఖాళీల ఎన్ని, అదేవిధంగా పదోన్నతుల ప్రక్రియలో వివిధ క్యాడర్లకు సంబంధించిన రోస్టర్ పాయింట్స్ పూర్తి స్థాయిలో బహిరంగ పరచాలన్నారు. అలాగే ఉపాధ్యాయ బదిలీల ఒత్తిడిలో అధికారులు, ఉపాధ్యాయులు ఉన్న సందర్భంలో బదిలీల షెడ్యూలు ముగిసే వరకు ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాలు వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిలు ఎస్పీ మనోహర్ కుమార్, కే . ఏ.ఉమామహేశ్వరరావు కష్ణా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి కనకారావు, షౌకత్ హుస్సేన్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే శ్రీనివాసరావు, ఏ సుందరయ్య ,కష్ణాజిల్లా గౌరవాధ్యక్షుడు జే. లెనిన్ బాబు, ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షుడు ఎం. కష్ణయ్య జిల్లా నాయకులు రంగనాథ్, ఎం వి సత్యనారాయణ జీవేంద్రరావు, శ్రీకాంత్, చలపతి రావు తదితరులు ఉన్నారు.

వీరాంజనేయ స్వామి హుండీ ఆదాయం రూ. 7.34 లక్షలు

ప్రజాశక్తి - పామర్రు : ఉండపూడి పోలవరం అడ్డరోడ్డు వద్ద ఉన్న శ్రీవీరాంజనేయ స్వామి దేవాలయం ఉండి ఆదాయం గురువారం లెక్కించారు.75 రోజులకు గాను 7 లక్షల 34 వేల 410 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి పి వి ఎన్ వి ప్రసాద్ రావు గురువారం తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమానికి పర్యవేక్షణ అధికారిగా ఎస్ వి. సుబ్బారావు పాల్గొన్నారు. కార్యనిర్వ హణాధికారి సుబ్రహ్మణ్యేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు మట్ట వెంకటేశ్వరరావు, వెన్నా శ్రీనివాసరావు, ఈడే గంటేశ్వరరావు,దాడి పవన్ కుమార్ పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి- మచిలీపట్నం అర్బన్ : ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ఫెడరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల సంఘం లీగల్ అడ్వైజర్ లంకిశెట్టి బాలాజీ కోరారు. గురువారం మచిలీపట్నంలో జరిగిన ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్ల మచిలీపట్నం డివిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంకు లంకిశెట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు నూతన టెక్నాలజీని అలవర్చుకోవాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పోలింగ్ సమయంలో కౌంటింగ్ సమయంలో ఫోటోగ్రాఫర్లకు విడియో గ్రాఫర్లకు ప్రభుత్వ పరంగా పని కేటాయించాలని బాలాజీ కోరారు. దక్షిణ భారతదేశంలో కెమెరా సష్టికర్త లూయిస్ డాగ్ రే విగ్రహాన్ని ఏర్పాటు చేసి మచిలీపట్నం ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వ పరంగా ఫోటోగ్రాఫర్లకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని అర్హులైన వద్ధ ఫోటోగ్రాఫర్లకు పెన్షన్లు మంజూరు చేయాలని బాలాజీ కోరారు. విజయవాడ సోనీ కెమెరా డిస్ట్రిబ్యూటర్ సాయి రెడ్డి, మచిలీపట్నం డివిజన్ ఫోటోగ్రాఫర్లు, విడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలంకుర్తి శేషు, మచిలీపట్నం పెడన చిన్నాపురం ఇతర ప్రాంతాల నుంచి ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు హాజరయ్యారు.

మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు : ఇఒ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి శివారు వెంకట నరసింహపురంలో మురుగు సమస్య పరిష్కారానికి పటిష్ట చర్యలు చేపట్టినట్లు ఈవో ప్రసాద్ తెలిపారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు పంచాయితీ సర్పంచ్, పాలకవర్గం సహకారంతో మురుగునీరు పోయేందుకు వీలుగా రోడ్లకు అడ్డంగా తూములు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో చాలా కాలం నుంచి డ్రైనేజీ సమస్య పెండింగ్లో ఉందని, మురుగునీరు ఎక్కడిది అక్కడే నిలిచిపోయి దోమలకు నిలయంగా మారిందన్నారు. గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు గుర్తించామన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి ఈ సమస్య వెళ్ళిందన్నారు. ఆయన వెంటనే స్పందించి సమస్య ప్రక్షాళనకు చర్యలు చేపట్టాలని ఆదేశించారని తెలిపారు. దరిమెల రంగంలోకి దిగి సిమెంట్ తుమ్ములను రప్పించి మురుగు కాలువల్లో నీరు పోయేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. కాలనీలో మురుగంత దిగువన ఉన్న వాగులోకి వెళ్లేలా నిర్మాణ పనులు చేస్తున్నామన్నారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి ఈ పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నట్లు ఆయన చెప్పారు. గత 20 ఏళ్లలో ఈ పనులు చేయ లేదని, ప్రస్తుతం సమస్య ప్రక్షాళనకు పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. ఎమ్మెల్యే వెంకట్రావు ఆధ్వర్యంలో సిమెంట్ రోడ్ల నిర్మాణం కూడా జరిగిందన్నారు. పంచాయతీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చి పనులు చేపట్టామని తెలిపారు. సర్పంచ్, పాలకవర్గ సభ్యులు కూడా పూర్తి సహకారం అందిస్తున్నారని వివరించారు. గ్రామపంచాయతీలో ఏదైనా సమస్య ఉంటే సర్పంచ్ దష్టికి కానీ, తన దష్టికి కానీ తీసుకువస్తే వాటి పరిష్కారానికి కషి చేస్తానని ఆయన చెప్పారు. పైపులైన్ల రిపేర్లు కూడా చేస్తున్నామన్నారు.

తూములు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

పాలడుగు శివకు గద్దర్ అవార్డు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు మండలం ముదునూరుకు చెందిన పాలడుగు శివకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తమ కథారచయితగా గద్దర్ అవార్డు ప్రకటించింది. మ్యూజిక్ షాప్ మూర్తి సినిమాకు కథరచయిత అయిన పాలడుగు శివకు 2024వ సంవత్సరానికి ఉత్తమ కథా రచయితగా ఎంపికైనట్లు తెలంగాణ ప్రభుత్వం గురువారం ప్రకటించింది. ముదునూరు పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పాలడుగు సత్యనారాయణ కుమారుడు పాలడుగు శివ విదేశాల్లో చదువుకుని, వ్యాపారం చేసి తిరిగి వచ్చి తెలుగు సినిమాపై ఉన్న అభిమానం, ప్రేమతో సినీరంగంలో అడుగిడి కథారచయిత, నిర్మాతగా నిలవగా తొలిచిత్రానికి ఉత్తమ కథారచయితగా తెలంగాణ ప్రభుత్వం అవార్డు ప్రకటించడం పట్ల మాజీ సెన్సార్ బోర్డు సభ్యుడు, నిర్మాత వల్లభనేని వెంకటేశ్వరరావుతో పాటు పలువురు ముదునూరు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. మొదటి సారిగా కథరాసి, డైరెక్షన్ చేసి తొలిసారిగా నిర్మించిన సినిమాకు అవార్డు రావడం ఆయన ప్రతిభా పాటవాలకు నిదర్శనంగా పలువురు పేర్కొన్నారు.

అలరించిన నాట్య ప్రదర్శనలు

ప్రజాశక్తి-మొవ్వ : బుద్ధ జయంతి, కర్తరీత్యాగం సందర్భంగా కూచిపూడి డాక్టర్ వేదాంతం రాధేశ్యాం కూచిపూడి నాట్య శిల్పారామంలో బుధవారం నిర్వహించిన నాట్య ప్రదర్శనలు అలరించాయి. కేరళ రాష్ట్రంలోని ఎర్నాకులంకు చెందిన కళాకారులతో పాటు శిల్పారామం విద్యార్థులు ప్రదర్శించిన నాట్యంశాలు ఆహూతులను మైమరపింపచేశాయి. చిదంబరం అకాడమీ డైరెక్టర్ విజయకుమార్ బృందం పలు కూచిపూడి భరతనాట్యంశాలను ప్రదర్శించాయి. ఆయనతోపాటు కళాకారులు లైలా, అనిత, రమ్య, పుష్పాంజలి, ఓం నమో నారాయణ కీర్తన, నారాయణీయం, మరకతమణిమయచేలా అంశాలను ప్రదర్శించారు. అలాగే రాదేశ్యాం శిష్యులు అలాగే కనకమహాలక్ష్మి (సతులారా అన్నమయ్య కీర్తన), దుర్గ(అర్ధనారీశ్వర), తులసి, నమితసాజు, రమ్య సాజులు వినాయకకౌత్వమ్, బ్రహ్మాంజలి, అయ్యప్ప కౌత్వమ్ అంశాలను ప్రదర్శించారు. కళాకారులను నిర్వాహకులు శాలువాలతో అంగవస్త్రాలతో, ప్రశంసా పత్రాలతో సత్కరించారు.

ఎండియు ఆపరేటర్ల ధర్నా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : యండియు ఆపరేటర్స్ ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మెబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కలక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయ కులు మాట్లాడుతూ కృష్ణాజిల్లా లో ఉన్న 326 మంది ఎం.డి.యు ఆపరేటర్స్ గా ప్రజా పంపిణీలో గత 4 సంవత్సరాలుగా కొనసాగుతున్నామని తమ అగ్రిమెంటు 2027 వరకు ఉందని, అయినా ఎండియు ఆపరేటర్ల వ్యవస్థను తొలగిస్తున్నామని ప్రభుత్వం చెప్పడం బావ్యం కాదన్నారు. ప్రభుత్వం తమను కొనసాగింపుపై పునరాలోచన చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాల నుంచి ఐసిడియస్ అమౌంట్ను యండియు ఆపరేటర్లకు ఇవ్వలేదన్నారు. అలాగే విజయవాడ వరదలు వచ్చినప్పుడు ప్రజలకు నిత్యావసర సరుకులు అందించటానికి యం.డి.యు ఆపరేటర్లందరూ సుమారు 12 రోజులు ప్రజా పంపిణీ చేశామని, అప్పుడు డబ్బులు ఇస్తామని ఇంత వరకు ఇవ్వలేదన్నారు. అనంతరం జిల్లా కోర్టు సెంటర్ నుండి కలక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలక్టరేట్ పరిపాలన అధికారి ఆంజనేయ ప్రసాద్కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు,పి శ్యామ్ బాబు,చిన్న నాగయ్య యన్. చంద్రశేఖర్, వి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కల్లు గీత కార్మికులను నష్టపరిహారం విషయంలో కూటమి ప్రభుత్వం అయోమయానికి గురిచేస్తుందని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకా రామచంద్రరావు అన్నారు. మండలంలోని వెణుతురుమిల్లి శివారు దేశాయిగుంట గ్రామంలో ఇటీవల తాడి చెట్టుపై నుండి పడిపోవడంతో గాయపడిన పామర్తి సత్యనారాయణను గురువారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చెట్లపై నుండి పడిపోయిన వారికీ మూడు కేటగిరిలో నష్టపరిహారం మంజూరు చేసేవారనీ, కానీ ఆ పథకం ఉందో లేదో అయోమయ పరిస్థితిలో ఉందన్నారు. ఇటీవల గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి ఒక ప్రకటన చేస్తూ వత్తి చేస్తూ చెట్ల పై నుండి పడి మరణించిన వారికీ 5 లక్షలు, వికలాంగులకు 2 లక్షలు ప్రభుత్వం ఇస్తుందని ప్రకటిం చారనీ, కానీ విధి విధానాలు ప్రకటించలేదన్నారు. ఇటీవల కష్ణా జిల్లాలో కోడూరు మండలంలో ఉల్లిపాలెం గ్రామంలో ఉప్పాల యేసు చెట్టు పై నుండి పడిపోయి మృతిచెందాడని, కోడూరు గ్రామం శివారు స్వతంత్ర పురం లో మోర్ల కోటేశ్వరరావు వికలాంగుడయ్యాడని, అలాగే గుడ్లవల్లేరు మండలం దేశాయి గుంట గ్రామంలో పామర్తి సత్యనారాయణ చెట్టు పై నుండి పడిపోయి లేవలేని పరిస్థితిలో మంచం మీద వున్నాడన్నారు. ఇలా ఎంతోమంది గీత కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా తాడి చెట్ల పై నుండి పడి పోయి నష్ట పరిహారం అందక దిక్కుతోచని పరిస్థితి లో ఉన్నారని ఆవేదన చేశారు. గతంలో మాదిరిగా ఎక్సైజ్ శాఖ ద్వార విధి విధానాలు ప్రకటించి నష్టపోయిన వారి కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పామర్తి వీర నాంచారయ్య పాల్గొన్నారు.

గాయపడిన సత్యనారాయణను పరామర్శిస్తున్న వాకా

రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీకి చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-వన్‌టౌన్ : మండల లెవల్ స్టాక్ పాయింట్ నుండి (ఎంఎల్ఎస్) నుండి నిత్యావసర సరుకుల పంపిణీని వెంటనే పూర్తి చేసి రేషన్ దుకాణాల నుండి సరుకుల పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. జూన్ 1వ తేదీ నుండి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ పున:ప్రారంభం నేపథ్యంలో గురువారం విజయవాడ రూరల్ గొల్లపూడి ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద సరుకుల లోడింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గొల్లపూడి ఎంఎల్ఎస్ పాయింట్ గోదాములో ఉన్న నిత్యవసర సరుకులను పరిశీలించి, ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి చౌక ధరల దుకాణాలకు సరుకుల పంపిణీ, రవాణా ఛార్జీలు, హమాలీలకు చెల్లింపులు తదితర వివరాలను అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విజయవాడ, మైలవరం, నందిగామ, కంచికచర్ల, జగ్గయ్యపేట, తిరువూరు, విసన్నపేట, ఎంఎల్ఎస్ పాయింట్ల పరిధిలో 957 రేషన్ దుకాణాల ద్వారా సుమారు 8,929 టన్నుల బియ్యాన్ని, సుమారు 260 టన్నుల పంచదార కార్డుదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో జూన్ 1వ తేదీ నుండి రేషన్ దుకాణాల ద్వారా పారదర్శకంగా కార్డు దారులకు నిత్యావసర సరుకుల పంపిణీని పున:ప్రారంభించిందన్నారు. ఇప్పటికే రేషన్ దుకాణాల డీలర్లు, అసోసియేషన్ ప్రతినిధులు, పౌర సరఫరాల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. రేషన్ దుకాణాల ద్వారా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు రేషన్ పంపిణీకి చర్యలు తీసుకునేలా ఆదేశించామన్నారు. దివ్యాంగులు, 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు ఇంటి వద్ద రేషన్ సరుకులు పంపణీకి చర్యలు తీసుకున్నామన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ గోదాము నుండి రేషన్ దుకాణాలకు సరుకుల పంపిణీలో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన తక్షణమే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. తనిఖీలో కలెక్టర్ వెంట డిఆర్‌వో ఎం. లక్ష్మీనరసింహం సంబంధిత అధికారులు ఉన్నారు.

స్టాక్ పాయింట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ


అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఉమామహేశ్వరరావు

ఫ్లైఓవర్ల నిర్మాణాలను పూర్తి చేయాలి : బొండా

ప్రజాశక్తి-విజయవాడ: సెంట్రల్ నియోజకవర్గంలో నిర్మించాల్సిన పలు ఫ్లైఓవర్ల నిర్మాణ అంశాలపై ఆయాశాఖల అధికారులతో స్తానిక ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తన కార్యాలయంలో గురువారం చర్చించారు. ప్రధనంగా సింగ్ నగర్ డబల్ ఫ్లైఓవర్ , వాంబే కాలనీ ఫ్లైఓవర్, ఎల్సి నెంబర్ 316, గుణదల ఫ్లైఓవర్, పప్పుల మిల్లు సెంటర్ ఫ్లైఓవర్ పై చర్చ జరిగింది. రైల్వే ఎస్ ఎస్ ఈ సీనియర్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆర్ అండ్ బి డి.ఇ సత్యనారాయణ, మునిసిపల్ ఇ.ఇ శ్రీనివాస్ రెడ్డి , టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు. ఇరిగేషన్, మునిసిపల్ అధికారులు ఫ్లైఓవర్ల నిర్మాణాలపై ఎమ్మెల్యేతో చర్చించారు. నియోజకవర్గం పరిధిలోని ఐదు ఆర్ఓబిల నిర్మాణాలను పూర్తి చేయటానికి కేంద్ర ప్రభుత్వం వారు రూ.400 కోట్ల అంచనాలు తయారు చేశారన్నారు. అంతేగాక అప్రోచ్ రోడ్లు, స్థానిక వసతులు కల్పించడానికి రూ. 400 కోట్లకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 200 కోట్ల అప్రోచ్ రోడ్లను నిర్మించాల్సి ఉంటుందన్నారు. రూ. 600 కోట్లతో ఫ్లైఓవర్ల పనులను పూర్తి చేయటం జరుగుతుందని చెప్పారు. ఈ అభివద్ధి పనులపై ప్రతి వారం కూడా సమీక్షా సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. అలానే సీఎంఓ నుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైల్వే ప్రాజెక్టులను రివ్యూ చేయడం జరుగుతుందని అన్నారు.

రాయితీ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: మండల కేంద్రంలో 50 శాతం రాయితీతో విత్తనాలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ రైతన్న భూమిని బంగారు భూమిగా మార్చాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. భూసారాన్ని పెంపొందించి దిగుబడులు మెరుగుపరచాలన్న దృష్టితో సబ్సిడీ ద్వారా విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

నకిలీ విత్తనాలతో జాగ్రత్తగా ఉండాలి

ప్రజాశక్తి-వత్సవాయి: తొలకరి వర్షాలు పలకరిస్తున్న నేపథ్యంలో రైతులు ఖరీఫ్ వ్యవసాయ పనులకు సిద్ధం అవుతున్నారు. ఈ క్రమంలో విత్తనాలు కొనుగోలు చేసేందుకు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నాణ్యమైన విత్తనం వేసుకోకపోతే నష్టపోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. నకిలీ విత్తనాలతో మోసపోవద్దని పెనుగంచిప్రోలు వ్యవసాయ శాఖ అధికారి ఏవో రామసుబ్బారెడ్డి హెచ్చరించారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో వత్సవాయి, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట రూరల్ మండలాలు ఉన్నాయి. వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లో వరి, మిర్చి, పత్తి పంటలు సాగుతున్నాయి. రైతులు బీటీ పత్తి విత్తనాలు ఎక్కువగా సాగు చేస్తున్నారు. బీటీ విత్తనాలు ప్యాకెట్ 475 గ్రాములు రూ.1,635, బీటీ టు రూ.901 ధర ఉందని తెలిపారు. డీలర్లు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు. విత్తనాలను లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. గతంలో గుంటూరు, ఖమ్మం జిల్లాల నుంచి నకిలీ పత్తి విత్తనాలు వచ్చాయని, వత్సవాయి, చందర్లపాడు, పెనుగంచిప్రోలు తదితర ప్రాంతాల్లో రైతులు నష్టపోయారని తెలిపారు. తక్కువ ధరకు వస్తున్నాయని ప్రైవేటు వ్యక్తుల వద్ద విత్తనాలు కొనవద్దని, నర్సరీలో నారు కొనేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని రామసుబ్బారెడ్డి సూచించారు.



'మన గ్రోమోర్' దుకాణం ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డలో మన గ్రోమోర్ ఎరువుల షాపును రీజనల్ జోనల్ కంట్రోలర్ సత్యనారాయణ ప్రారంభించారు. గురువారం కొత్త వంతెన సమీపంలో డిఎస్పీ ఆఫీస్ రోడ్లో నూతనంగా ఏర్పాటు చేసిన షాపును ప్రారంభించిన సత్యనారాయణ మాట్లాడుతూ కోర మండల షాపులో రైతులకు రసాయనిక ఎరువులతో పాటు సేంద్రియ జీవన ఎరువులు స్ప్రేయర్లు టార్పాలిన్ పట్టాలు పశువుల దాన డ్రోన్ పిచికారి సేవలు అన్ని రకాల వాహనాల ఇన్సూరెన్స్ లు సరసమైన ధరలకే రైతులకు అందించడం జరుగుతుందని చెప్పారు. ఏరియా మార్కెటింగ్ రిటైలర్ ఆఫీసర్ వెంకటరమణారావు మాట్లాడుతూ రైతుల అవసరం మేరకు మా స్టోర్ మేనేజర్ బాబు వచ్చి మీ పంట పొలాలను పరిశీలించి సూచనలు సలహాలు అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైలర్ కంట్రోలర్ ఆఫీసర్ శేషు లతోపాటు రైతులు పాల్గొన్నారు

డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌కు పటిష్ట భద్రత : లక్ష్మీశ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశామని, అయినా అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలలో భాగంగా విజయవాడ రూరల్ గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్లను భద్ర పరిచే డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌ను గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక దళ పరికరాల ఏర్పాటను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌ను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందించడం జరుగుతుందన్నారు. గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. తనిఖీ ప్రక్రియలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, వై రామయ్య(టీడీపీ), తరుణ్ కాకాని (బిజేపి) కె. పరమేశ్వరరావు (ఏపిపి) కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ సలీమ్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ: గవర్నర్‌పేట వెహికాల్ డిపోలో గురువారం విజయవాడ నగర పాలక సంస్థ సిబ్బంది అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈకార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించే విధానం, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్లు ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా డిపో చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదం జరిగితే ఫైర్ ఎక్సటింగుషేర్ వాడి, మంటలను ఎలా ఆర్పాలి, వంటి విషయాలపై వెహికల్ డిపో సిబ్బందితో చేయించారు. ఈ కార్యక్రమంలో వెహికల్ డిపో ఇంచార్జి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యేసుపాదం, రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా, వెహికల్ డిపో సిబ్బంది పాల్గొన్నారు.

లారీ బోల్తా

ప్రజాశక్తి-వీరులపాడు: మండలంలో జుజ్జూరు గ్రామ సమీపంలోని నరసింహారావు పాలెం తోటమాల వద్ద మూల మలుపు వద్ద గురువారం ఉదయం లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. ఈ ప్రాంతంలో నిత్యం ప్రమాదాలు జరిగినప్పటికీ అధికారులు ఎటువంటి హెచ్చరికలు బోర్డులు ఏర్పాటు చేయడం లేదని, ఆర్అండ్‌బి అధికారులు స్పందించి నరసారావుపాలెం తోటమాల వద్ద ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తిరుపతమ్మ ఆలయానికి విరాళం

ప్రజాశక్తి-వత్సవాయి: పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి అమ్మవారి దేవస్థానానికి పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణానికి చెందిన సుంకర శ్రీనివాసరావు మాధురి దంపతులు నిత్యాన్నదాన పథకానికి రూ.50,116, గో సంరక్షణకు సుంకర చెంచయ్య బాయమ్మ పేర్ల మీద రూ.50,116 ఆలయ ఏఈవో తిరుమలేశ్వర్రావుకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు దర్శనం అనంతరం శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street,
Daba Gardens, Visakhapatnam-530020.
Goverment Of India

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)
RC/773/2017 - 08.04.2025
Union Bank of India, Governorpeta Branch, Vijayawada, Krishna District
Versus
Smt. Budda Naga Lakshmi Manga Devi & others

To
(CD-1) Smt. Budda Naga Lakshmi Manga Devi, W/o Sri. Ravi Sankar, D No. 10-8-2, Guru Mahanthy Lane, Brahmin Street, Main Road, Vijayawada, Krishna District.
(CD-2) Sri. Budda Ravi Sankar, S/o Sri. Vekata Rao, D No. 10-8-2, Guru Mahanthy Lane, Brahmin Street, Main Road, Vijayawada, Krishna District.
(CD-3) Sri. Akula Srinivasa Rao, S/o Sri. Samba Siva Rao, Flat No. FRIA, 4th Lane, Siddartha Nagar, Vijayawada, Krishna District.
(CD-4) Sri. Narla Vamsi Krishna, S/o Sri. Pardhasaradhi Chowdary, Brundavan Colony, Behind Mahita Public School, Vijayawada, Krishna District

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/522/2013** an amount of **Rs. 23,12,572/-** (Rupees twenty three lakhs twelve thousand five hundred and seventy two only) along with pendentellite and future interest **@ 11.75% p.a** compounded with monthly rests from the date of application i.e. **23.12.2013** till realization /date of payment and the costs has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.

4. In addition to the sum aforesaid, you will be liable to pay:
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the certificate/ execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice, warrant and other processes that may be taken place for re covering the certificate amount due.

5. Attention is invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:
16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16 (2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 08th April 2025.
(Avasarala Anil)
Recovery Officer.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : కలెక్టర్

యోగా చేస్తున్న కార్పొరేషన్ ఉద్యోగులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం తెల్లవారుజామునే జిల్లా కలెక్టర్ ఏపీ యోగాసభ ఆధ్వర్యంలో నగరంలోని గాంధీనగర్ వాకర్స్ అసోసియేషన్ హాల్లో యోగ గురువు చింతయ్య నేతత్వంలో ఏర్పాటు చేసిన యోగా శిక్షణ తరగతుల్లో పాల్గొని సూర్య నమస్కారాలు, యోగా సనాలు, ప్రాణాయామాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగా ద్వారా మనస్సు, శరీరము ఏకమై ఆరోగ్య సమస్యలు తొలగిపోయి మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రతిరోజు తాను యోగా చేయడం వలన ఎంత ఒత్తిడి ఉన్న సాఫీగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నానన్నారు. వచ్చే జూన్ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు వీలుగా ప్రతి ఒక్కరు తమ పేర్లను యోగా యాప్ లో తప్పనిసరిగా నమోదు చేయించు కోవాలన్నారు. ఏపీ యోగ సభ వారు ఎక్కడా లేనివిధంగా మచిలీపట్నంలో ఐదు కేంద్రాల్లో చింతగుంటపాలెం, గొడుగుపేట, శంకరమఠం, గాంధీనగర్, రెడ్ క్రాస్ భవనంలో ఉచితంగా యోగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారని, ప్రజలందరూ ముఖ్యంగా ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. **ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ :** మచిలీపట్నం నగర పాలక సంస్థ కార్యాలయం సమావేశపు హాలులో గురువారం ఉదయం యోగ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులను మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు ప్రారంభించి ప్రసంగించారు. యోగ మాస్టర్ ముదిగొండ శాస్త్రి, శిక్షణ తరగతులు నిర్వహించారు. అయ్యప్ప, ప్రసాద్, కుముద్వని తదితరులు మాట్లాడారు. సిబ్బంది చేత కపాలభాతి, భ్రమరీ ప్రాణాయామం,ధ్యానం చేయించారు.

జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మూడు నెలలు పొడిగింపు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ఈనెల 31వ తేదీన ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి యమ్.వెంకటేశ్వర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచన మేరకు జర్నలిస్టుల బస్సు పాసులను రెన్యువల్ చేయవలసిందిగా కోరుతూ కష్ణాజిల్లా ప్రజా రవాణా అధికారికి లేఖను పంపుతున్నట్లు వారు తెలిపారు.

ఆత్మవిశ్వాసమే విద్యార్థులకు మనోబలం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : గ్రంథాలయాలలో విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని గురువారం మచిలీపట్నం సబ్ జైల్ పర్యవేక్షణ అధికారి పి రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వేసవి సెలవుల శిక్షణ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు జ్ఞానవద్ధితో పాటుగా కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం కలుగుతుందన్నారు. పిల్లలు సామాజిక నైపుణ్యాలు అభివద్ధి చేసుకోవచ్చని అన్నారు. పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంపొందించుకుంటే వారు మానసికంగా దఢంగా ఉండడానికి దోహదపడుతుం దన్నారు. సవాళ్లను ఎదుర్కొని విజయవంతంగా ముందుకు సాగినప్పుడే వారి భవిష్యత్తు బాగుంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో 45 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పి. వి. ఫణి కుమార్, ఉపాధ్యాయులు శేషగిరిరావు, కాగిత సాంబశివరావు, లాల్ బహదూర్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డలో యంత్రాలు పరిశీలిస్తున్న ఎంఎల్ఏ బుద్ధప్రసాద్

గన్నవరంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త నవీన్,

సాగులో సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం : ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల, వ్యవసాయ శాఖ కలిసి గురువారం గన్నవరం మండలంలో గల రోటరీ క్లబ్ ప్రాంగణం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శాస్త్రవేత్త డా. బి. నవీన్, మండల వ్యవసాయ అధికారిని రజనీ సారథ్యం వహించారు. రైతులకు వివిధ పంటలలో సార్వా సాగుకు నూతన సాంకేతికత పరిజ్ఞానం, ఇతర సంబంధిత విషయాలపై భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్తలు, వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. తర్వాత రైతులకు నూతన వంగడాలు, వ్యవసాయ నూతన సాంకేతికతపై చర్చ గోష్టి నిర్వహించి వారికున్న సందేహాలను శాస్త్రవేత్తలు పూర్తిస్థాయిలో నివృత్తి చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ డి సుధారాణి నోడల్ అధికారిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ నరసింహారావు, డి డి ఏ జ్యోతి రమణి , ఏ డి ఏ శ్రీనివాస్, ఏ. ఓ పద్మజా , డా. శైలజా రాణి, శాస్త్రవేత్త తెగుళ్ల విభాగం చెరుకు పరిశోధన స్థానం ఉయ్యూరుకు చెందిన డా. పి. అనిత పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నూతన సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. గురువారం మండల పరిధిలోని వేకనూరులో వికసిత్ కషి సంకల్ప అభియాన్ సభ ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయంలో సాగు వ్యయం తగ్గించాలని లక్ష్యంతో ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ యంత్ర పరికరాలు అందిస్తోందన్నారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా వ్యవసాయాన్ని సులభతరం చేసేందుకు ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. ఇందుకోసం రైతులకు ప్రభుత్వం రాయితీపై డ్రోన్లు అందిస్తోందన్నారు. రోజురోజుకు పురోగతి సాధిస్తున్న శాస్త్ర సాంకేతిక రంగాల ప్రగతితో రైతులకు మేలు కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ జి శివన్నారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మనోహర్, ఘంటసాల కషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ సుధారాణి, ఎంపీడీవో ఎం మరియాదేవి, గ్రామ సర్పంచ్ తుంగల శ్రీలక్ష్మి, ఏ డి ఏ జయప్రద పాల్గొన్నారు .ఈ సందర్భంగా వ్యవసాయంలోడ్రోన్ ఏర్పాటుపై ప్రదర్శన నిర్వహించారు. **ప్రజాశక్తి మోపిదేవి :** మోపిదేవి మండలం వెంకటాపురం గ్రామంలో ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల పర్యవేక్షణలో రైతులకు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. గహ విజ్ఞాన శాస్రవేత్త జి కృష్ణవేణి మాట్లాడుతూ కె.వి.కె నిర్వహించే కార్యక్రమాలు, లభ్యమయ్యే విత్తనాలు, భూసార పరీక్ష ఉపయోగాల గురించి వివరించారు. వరిలో నూతన వంగడాలు, వివిధ నేలలకు అనువైన వరి రకాల గురించి వాటిలో చేపట్టవలిసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. డాక్టర్ కె నాగేంద్ర, భారతీయ వ్యవసాయి పరిశోధనా స్థానం పెదవేగి నుండి డాక్టర్ సుబ్బన్న, మోపిదేవి వ్యవసాయ అధికారిణి కే హేఫ్సిబా రాణి, సర్పంచ్ సోములమ్మ తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : నియోజకవర్గ పరిధిలోని 75 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ 36 లక్షల రూపాయల సిఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ లబ్ధిదారులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నియోజకవర్గంలో 10 విడతల్లో 334 మంది లబ్ధిదారులకు రూ రెండు కోట్ల 25 లక్షల 37 వేల 424 లు సీఎంఆర్ సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్ రామ్, కూటమి నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ అభివద్ధి, ప్రజల శ్రేయస్సుకు సమ ప్రాధాన్యత ఇస్తూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముందుకు సాగుతున్నారని టిడిపి పట్టణ, రూరల్ మండలాల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళిలు అన్నారు. గురువారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో నిర్వహించిన గుడివాడ రూరల్ మండలం చినఎరుకపాడు గ్రామానికి చెందిన బాధిత కుటుంబానికి మంజూరైన రూ.80వేలు సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి పత్రాలను బాధిత కుటుంబ సభ్యురాలు పామర్తి నాగజ్యోతికి అందజేశారు. సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, అంగలూరు చిట్టిబాబు, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డలో మంజూరు పత్రాలు అందిస్తున్న ఎంఎల్ఏ

రేపు పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : మండల పరిధి గ్రామాల్లో ఈనెల 31న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు 5,291 మంది లబ్ధిదారులకు గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా అందచేయనున్నట్లు ఎంపీడీవో జీఎస్వి శేషగిరిరావు తెలిపారు. జూన్ 1వ తేదీ ఆదివారం అయినందున ఒకరోజు ముందుగా ఉదయం 7 గంటలకే లబ్ధిదారుల ఇంటివద్దనే పింఛన్లు సచివాలయ సిబ్బంది పంపిణీ చేస్తారని తెలిపారు. 1-12-2023 నుండి 31-10-2024 మధ్యకాలంలో ఏపింఛనైనా తీసుకుంటూ మరణించిన మగవారి జీవిత భాగస్వాములు (భార్యలు)కు వితంతు పింఛన్‌గా రూ. 4వేల రూపాయలను 60 మందికి జూన్ 12న పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. **ప్రజాశక్తి గుడ్లవల్లేరు :** మండ లంలో జూన్ నెలకు 6929 పెన్షన్స్ కు గాను రూ. 30,18,6500 విడుదల చేసినట్లు ఎంపీడీవో టీ విజయ సారథి తెలిపారు. జూన్ 1 వ తారీకు ఆదివారం కావడం చేత మే 31 వ తేది శనివారం ఉదయం 6.30 నిమిషాల నుండి అన్ని గ్రామాల సచివాలయాలలో పంపిణీ ప్రారంభిస్తామన్నారు.

బాలిక దత్తత

బాలిక దత్తత మంజూరు పత్రాలు అందిస్తున్న డిఆర్ఓ

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : చిన్నారి హర్షిని పోషణ, సంరక్షణకు బాధ్యత దత్తత తీసుకున్న తల్లిదండ్రులు వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖర రావు సూచించారు. తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లాకు చెందిన రాంబాబు సబిత దంపతులు దత్తత కోసం దరఖాస్తు చేసుకున్న హర్షినిని గురువారం కలెక్టరేట్ లోని వారి చాంబర్‌లో జిల్లా రెవెన్యూ అధికారి కే. చంద్రశేఖర రావు వారికి అప్పగించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ దత్తత కోసం దరఖాస్తు చేసుకున్న ఆ దంపతులకు కేంద్ర ప్రభుత్వ దత్తత అధికత సంస్థ- కారా అనుమతి లభించడంతో ఆ చిన్నారిని దత్తత ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి,డిసిపియు,శిశుగహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్నారికి ఎంఎల్ఏ ఆశీస్సులు

ప్రజాశక్తి-మోపిదేవి (చల్లపల్లి) : తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మేకవారి పాలెంకు చెంది న యార్లగడ్డ శ్రీనివాసరావు మనవడు జీయాన్ష్ ను గురువారం సాయంత్రం అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ఆశీర్వదించారు. వారం రోజుల కిందట గుత్తికొండ వంశీకష్ణ శ్రీజ దంపతుల కుమారుడు జియాన్ష్ ఉయ్యాల వేడుక జరగక ఆ సమయంలో బుద్ధ ప్రసాద్ స్థానికంగా లేకపోవడంతో హాజరు కాలేకపోయారు. గురువారం కుటుంబ సమేతంగా వచ్చి చిన్నారిని ఆశీర్వదించడం పట్ల యార్లగడ్డ శ్రీనివాసరావు కుటుంబం సంతోషం వ్యక్తం చేశారు.

వర్షానికి వాహనదారుల ఇబ్బందులు

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండల పరిధిలోని కంకిపాడు, పునాదిపాడు గ్రామాలలో గురువారం కురిసిన చిన్న వర్షానికి రోడ్లు మునిగి వర్షం నీరు పోక వాహనదారులు తీవ్ర ఇబ్బందుకులకు గురయ్యారు. కంకిపాడు బస్టాండు, పునాదిపాడు ఫ్లైఓవర్ దగ్గర డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక నీరు పోయే మార్గం లేకపోవడంతో దానిలోనే వాహనదారులు ప్రయాణిస్తున్నారు. వర్షం కురిసిన ప్రతిసారీ ఇదే సమస్య ఉంటుందని, అధికారులు స్పందించి రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడాలని కోరుతున్నారు.

సీనియారిటీ జాబితా జనరల్ ప్యానల్‌కు ఆమోదం

ప్రజాశక్తి-విజయవాడ: ఫీడర్ క్యాటగిరీ పోస్టులను పదోన్నతిపై భర్తీ చేసేందుకు ఫైనల్ సీనియారిటీ జాబితా నుంచి 37 మందితో కూడిన జనరల్ ప్యానల్‌ను స్థాయి సంఘం ఆమోదిస్తూ తీర్మానించింది. నగర మేయర్ రాయన బాగ్యలక్ష్మీ అధ్యక్షతన నగరపాలక సంస్థ స్థాయి సంఘం సమావేశం గురువారం జరిగింది. మొత్తం 33 అంశాల్లో ఒకటి, అర మినహా అన్నింటినీ ఆమోదించేశారు. ఉద్యోగుల ప్రమోషన్లు, వాటి భర్తీ, ఆర్థికపరమైన, రోడ్ల వర్క్స్ తదితర అంశాలకు సంబంధించిన అత్యధిక అంశాలపై సమగ్రమైన చర్చ లోపించినట్లు విశ్వసనీయ సమాచారం. స్థాయి సంఘం సమావేశం నిర్వహణలో అటు అధికారులు, ఇటు సభ్యుల తీరుపై పలు విమర్శలకు దారితీస్తున్నాయి. ఎంతో విలువైన అంశాలపై కనీస చర్చ కానీ, వాటిపై వివరణ ఇచ్చే పరిస్థితి సమావేశంలో మచ్చుకైనా కనిపించడం లేదనే చర్చ విఎంసిలో లేకపోలేదు. మొక్కుబడి సమావేశాల్లాగా తయారవుతున్నాయనే దిశగా విపక్షాలు విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వం వారు 2024 మార్చి 6వ తేదీన జారీ చేసిన మెమో ప్రకారం సీనియర్ అసిస్టెంట్ క్యాడర్‌లోని ఖాళీలను , 2024-25 ప్యానల్ సంవత్సరంలో ఏర్పడబోవు ఖాళీలను ఫీడర్ క్యాటగిరీ పోస్టులు అయిన జూనియర్ అసిస్టెంట్లు, స్టెనోలు, టైపిస్టుల నుంచి పదోన్నతిపై భర్తీ

మాట్లాడుతున్న మేయర్ భాగ్యలక్ష్మి

చేయడానికి ఫైనల్ సీనియారిటీ జాబితా నుంచి 37 మందితో కూడిన జనరల్ ప్యానల్‌ను స్థాయి సంఘం సమావేశం ఆమోదిస్తూ నిర్ణయం చేసింది. సర్కిల్-2 పరిధిలో 27వ డివిజన్‌లోని రైవస్ కాలువలో సీతారామపురం (కొత్త వంతెన) నుంచి అపోజిట్ బావాజీపేట మూడవ లైన్ వరకు కట్టను సుందరీకరణ, అభివృద్ధి చేయడానికి సాధారణ నిధులు రూ.49.98 లక్షల అంచనాల అంశాన్ని సమావేశం ఆమోదించింది. ఇదే కాలువ పరిధిలోని అపోజిట్ బావాజీపేట మూడవ లైన్ నుంచి విజయటాకీ వంతెన వరకు కట్టను రూ. 49.98 లక్షల అంచనాతో సుందరీకరణ పనులకు సంబంధించిన అంశం ఆమోదం పొందింది. సర్కిల్-1 పరిధిలోని 41వ డివిజన్ ఆశ్రమము వీధిలోని సిసి రోడ్డు నిర్మాణానికి రూ.49.95 లక్షల అంచనా విలువ కల్గిన అంశాన్ని ఆమోదించారు. 50వ డివిజన్ లంకె సావిత్రమ్మ ఇంటి నుంచి పోశయ్య సుబ్బారావు ఇంటి వరకు కొత్తగా రిటైనింగ్ వాల్ , సిసి రోడ్డు, సైడ్ డ్రైయిన్ నిర్మించాలని స్థానిక కార్పొరేటర్ కోరిన దానిపై రూ.31.41 లక్షల సాధారణ నిధుల నుంచి వెచ్చించడానికి సంబంధించిన అంశం ఆమోదం పొందింది. సర్కిల్-1 టెలిఫోన్ కాలనీలో సిసి రోడ్డు నిర్మించడానికి రూ.26.35 లక్షల అంచనా విలువ కల్గిన అంశాన్ని, 50వ డివిజన్ కోండ్రు వారి వీధి నుంచి కత్తి దుర్గారావు వీధి వరకు రిటైనింగ్ వాల్ రూ. 31.35 లక్షల అంచనా విలువ కల్గిన అంశం ఆమోదం పొందింది. వర్క్స్ డివిజన్-3లో గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) టెక్నికల్ రిజిస్ట్రర్ ప్రకారంపరిపాలనా ఆమోదం పొంది, రూ. ఐదు లక్షల లోపు నామినేషన్ పద్ధతిపై, ఇతర పనులు పూర్తి కాబడుటకు వివిధ ప్రభుత్వ కార్యక్రమాలకు , వాటి నిర్వహణకు చేపట్టబడిన అత్యవసర 240 పనులకు సంబంధించిన అంశాన్ని ర్యాటిఫై చేస్తూ సమావేశం నిర్ణయం చేసింది. ఈ సమావేశంలో స్థాయి సంఘం సభ్యులు సత్యనారాయణమూర్తి, బాపతి కోటిరెడ్డి, మొహమ్మద్ ఇర్ఫాన్, అంబడిపూడి నిర్మల, చీఫ్ ఇంజినీర్ ఆర్ శ్రీనాథరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

టిటిడికి కూరగాయలు సరఫరా

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: మండవ కుటుంబరావు ఆశయాల కొనసాగింపే లక్ష్యంగా మండవ కుటుంబరావు మిత్రమండలి పని చేస్తుందని మండవ నాగేంద్ర అన్నారు. కుటుంబరావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా బందరు రోడ్డులోని ఏ వన్ కన్వెన్షన్ సెంటర్ నుంచి తిరుమల తిరుపతి దేవస్థానానికి పది టన్నుల కూరగాయలతో బయలుదేరిన వాహనాన్ని మిత్ర మండలి సభ్యులు గురువారం జెండా ఊపి ప్రారంభించారు. నాగేంద్ర మాట్లాడుతూ మండవ కుటుంబరావు మిత్రమండలి గత రెండు సంవత్సరాలుగా టీటీడీకి కూరగాయలను అందజేస్తుందన్నారు. మిత్ర మండలి సభ్యులు మండవ శశి మాట్లాడుతూ రెండు దశాబ్దాల క్రితం మండవ కుటుంబరావు ప్రారంభించిన ఈ కార్యానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. తొలుత మండవ కుటుంబరావు చిత్రపటానికి పూలమాలలు వేసి సభ్యులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు మేదరమెట్ల శ్రీనివాస్, గుమ్మడి సురేష్, అరవపల్లి ఆదిత్య, శేష సాయి వర్మ, పైడిపాటి త్రినాథ్, మాజీ కార్పొరేటర్ గోగినేని సుజాత తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

విజయవాడ: పెజ్జోనిపేటలోని నీ తోడు మానసిక వికాస కేంద్రంలో పౌష్టికాహారం లోపం ఉన్న పిల్లల కోసం ప్రత్యేక కార్యక్రమం గురువారం నిర్వహించారు. డాన్ బోస్కో లెర్నింగ్ సెంటర్, నవజీవన్ బాలభవన్ సంస్థ వారు పిల్లలకు పౌష్టికాహారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నవజీవన్ బాలభవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ తంబి జోసఫ్, అడ్మినిస్ట్రేటివ్ ఇంచార్జి ఫాదర్ మర్రిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫాదర్ తంబి జోసఫ్ మాట్లాడుతూ 'పిల్లలకు పౌష్టికాహారం అందించడం వల్ల వారి ఆరోగ్యం మెరుగవుతుందన్నారు.. జంక్ ఫుడ్ వంటి ఆరోగ్యానికి హానికరమైన ఆహారాన్ని తగ్గించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యం పట్ల బాధ్యతతో ఉండాలన్నారు. ఫాదర్ మర్రిరెడ్డి మాట్లాడుతూ మంచి ఆహారం పిల్లల ఎదుగుదలకు బలమైన ఆధారంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ మేనేజర్ ఎండి వసంత కుమారి, నర్స్ సునీత, డాక్యుమెంటేషన్ ఇన్‌ఛార్జ్ శ్రావణ్ కుమార్, లెర్నింగ్ సెంటర్ టీచర్లు పావని, ఆశ, రేవతి, దుర్గ, లలిత, శ్రావణి, రాజ్యలక్ష్మి, మేరీ, హామిక పాల్గొన్నారు.

కార్పొరేటర్ రాఘవకు పరామర్శ

ప్రజాశక్తి-భవానీపురం: 39వ డివిజన్ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవను ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, బీజేపీ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య, మాజీ కార్పొరేటర్ పత్తి నాగేశ్వరరావు గురువారం పరామర్శించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా నరేంద్ర రాఘవ ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో గొల్లపూడి ఆంధ్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన్ను నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నేతలు బొల్లేపల్లి కోటేశ్వరరావు, పత్సవ మల్లికార్జున, బ్రహ్మారెడ్డి, మైనంపాటి రమేష్, సుజనా మిత్ర కోఆర్డినేటర్లు కొల్లి దుర్గారావు, సప్పా శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రపంచ పర్యావరణ సంస్థ గౌరవ అధ్యక్ష, అధ్యక్షులుగా

డాక్టర్ అనిత, భార్గవ్ నియామకం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలిగా డాక్టర్ జి.అనిత, అధ్యక్షుడిగా బి.ఎస్.భార్గవ్ కుమార్‌ను నియమించామని ఆ సంస్థ వ్యవస్థాపకులు సిహెచ్.భద్ర తెలిపారు. ప్రొఫెసర్ అనిత ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం హెడ్‌గా ఉండిఎంతో మంది జర్నలిస్టులను సమాజానికి అందించారని తెలిపారు. అలాగే భార్గవ్ జర్నలిస్ట్‌గా కెరీర్‌ను ప్రారభించి తదనంతరం ఎఎన్‌యు జర్నలిజం విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేశారని, ప్రస్తుతం రాష్ట్ర హైకోర్టు న్యాయవాదిగా ఉంటూనే పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో వారిని ఆయా పదవుల్లో నియమించామని తెలిపారు. తమ సంస్థ ఎంపి, తెలంగాణాల్లోనే కాకుండా సుమారు ఎనిమిదికిపైగా రాష్ట్రాల్లో విస్తరించిందన్నారు. దుబాయ్ లాంటి దేశాల్లోనూ పర్యావరణ పరిరక్షణకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు.

గాలి కాలుష్యం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఏటా సుమారు 16 లక్షల మందిపైగా మరణిస్తున్నారని తెలిపారు. ప్రపంచం మొత్తం జనాభాలో సుమారు 70 మంది శాతం మంది కలుషిత నీరు తాగుతున్నారని పేర్కొన్నారు. మరోవైపు అడవుల విధ్వంసం పెరిగిపోతోందన్నారు. సుమారు 35 వేల హెక్టార్లలోని చెట్లను ఇప్పటికే కొట్టేశారని, దీంతో గాలి, నీరు, భూమి కలుషితంగా మారి మానవ జీవనానికి ఇబ్బందిగా మారిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణకు, కాలుష్యాన్ని తగ్గించేందుకు వివిధ రకాల కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ప్రొఫెసర్ అనిత మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమం, సేవ్ నేచర్, ప్రొటెక్ట్ వాటర్ సోర్స్ లాంటి కార్యక్రమాలను ప్రపంచ పర్యావరణ సంస్థ నిర్వహిస్తోందన్నారు. భార్గవ్ మాట్లాడుతూ సమాజంలో ప్రకతి పట్ల ప్రేమను పెంపొందించే విధంగా భవిష్యత్తులో కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.

ఉత్సాహంగా గ్రంథాలయ వర్క్‌షాప్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ బుక్ ఫెస్టివల్ లైబ్రరీ ప్రాంగణంలో జరుగుతున్న గ్రంథాలయం వర్క్‌షాప్ గురువారం పదో రోజుకు చేరింది. ఈకార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొనడంతో ఉత్సాహంగా సాగింది. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక (ఎన్‌టిఆర్ జిల్లా), విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ, మరియు స్వేచ్ఛ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. విద్యార్థులు స్టోరీ వీవర్ డిజిటల్ వేదికపై ఉన్న కథల్ని చదివి, తామే స్వయంగా కథలు రూపొందించి ఇబుక్స్‌గా తయారుచేసే ప్రయత్నం చేశారు. పాఠకులుగా మాత్రమే కాకుండా రచయితలుగా మారడంలో విద్యార్థులు చొరవ చూపారు. అంతేకాకుండా పుస్తకాలపై సమీక్షలతో కూడిన పాడ్‌కాస్ట్‌లను కూడా తయారుచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తమ కథలను సమర్పించగా, వాటిని డిజిటల్ పుస్తకాలుగా రూపొందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అనంతరం జరిగిన ప్రత్యేక సమావేశంలో సాహితి ప్రచురణలు సంస్థకు చెందిన జి.లక్ష్మి, సహస్ర బుక్స్ నిర్వాహకులు ఎ.బి.ఎస్. సాయిరాం, నవరత్న బుక్‌హౌస్ నుండి బి.రవికుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాశక్తి బుక్‌హౌస్ జనరల్ మేనేజర్ కె.లక్ష్మయ్య, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక బాధ్యులు గోళ్ల నారాయణరావు అధ్యక్షత వహించారు. స్వేచ్ఛ ఆంధ్రప్రదేశ్ నుండి రహ్మానుద్దిన్, నిహారిక, పర్వానీ పాల్గొన్నారు.

వర్షితకు సిపి అభినందన

ప్రజాశక్తి-విజయవాడ: గత నెల 24 నుంచి 28 వరకు బోపాల్‌లోని లోయర్ లేక్ వేదికగా జరిగిన 35వ జాతీయ కెనోయ్ స్ప్రింట్ చాంపియన్ షిప్‌లో కంస్య పతకం సాధించిన అథ్లెటిక్ గొలుగూరి వర్షితను పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు అభినందించారు. పటమట ఎన్ఎస్ఎం పబ్లిక్ స్కూల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్నట్లు, కెనోయ్ ఈవెంట్ లో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ నుండి వర్షిత ఒక్కర్తే ఎంపిక అయినట్లు, బోపాల్ నందు జరిగిన 35వ జాతీయ కెనోయ్ స్ప్రింట్ చాంపియన్ షిప్ లో సబ్ జూనియర్ కె4 500 మీటర్ల విభాగంలో ఒడిశా జట్టుకు ప్రాతినిధ్య వహించి తృతీయ స్థానం సాధించినట్లు వివరించగా, వర్షిత చదువుల్లో, అథ్లెటిగ్గా రాణించి భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాలని పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు ఆకాంక్షించారు.

రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్: 50వ డివిజన్ నన్నే సాహెబ్ వీధిలో ఉన్న అంతర్గత అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రోడ్డు పనులను కార్పొరేటర్ బోయి సత్యబాబు గురువారం ప్రారంభించారు.
నాలుగు లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన పనులను నాణ్యతగా త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సిహెచ్ రమణ. బాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.